27 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 91 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

### నేడు ఖైరతాబాద్ వినాయకుడికి
## ప్రాణప్రతిష్ట


- ప్రత్యేక ఏర్పాట్లతో పాటు బందోబస్తు
- ట్రాఫిక్ మళ్లింపు ప్రకటించిన పోలీసులు

హైదరాబాద్, ఆగస్ట్26 (వెలుతురు):

గణేశ్ ఉత్సవాల్లో ఖైరతాబాద్ గణేశుడికి ఏటా ఆదరన పెరుగుతోంది. ప్రతిరోజూ లక్ష నుంచి రెండు లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ గణపతి వద్దకు



## ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి



- తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం
- వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు
- గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ




గాంధీనగర్,ఆగస్ట్26( వెలుతురు):

భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు– విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్ధం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌లోని హన్సల్‌పుర్ మారుతీసుజుకీ మోటార్

### సాదాబైనామాల పరిష్కారానికి
## దారి చూపిన భూభారతి

- తొలగిన కోర్టు స్టే- దరఖాస్తులకు త్వరలో మోక్షం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:

భూభారతి చట్టం ద్వారా సాదా బైనామాల దరఖాస్తులకు పరిష్కారం చూపిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. సాదాబైనామాలపై ఉన్న స్టేను రాష్ట్ర హైకోర్టు మంగళవారం నాడు తొలగించిందని ఈ తీర్పు లక్షలాది మంది పేద ప్రజల కలలను సాకారం చేస్తుందన్నారు. సాదా బై నామాల విషయంలో గత ప్రభుత్వం పేద ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించారని కానీ 2020 ఆర్ ఓ ఆర్

### బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

- పాల్గొన్న సిఎం రేవంత్, డిప్యూటి భట్టి, మంత్రులు



పాట్నా,ఆగస్ట్26( వెలుతురు):

బీహార్ లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో

## స్థానిక ఎన్నికలపై కసరత్తు

- ఓటర్ల జాబితా విడుదలకు ఇసి నోటిఫికేషన్
- 28లోపు ముసాయిదా జాబితా ప్రకటన

హైదరాబాద్,ఆగస్ట్26( వెలుతురు):

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల




## గవర్నర్లకు విచక్షణాధికారం

- ఆర్థిక బిల్లులును కూడా అడ్డుకోవచ్చు
- ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం

న్యూఢిల్లీ,ఆగస్ట్26( వెలుతురు):

గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం



### ఫోక్సో కేసులో నల్లగొండ కోర్టు
## సంచలన తీర్పు

- హత్యాచార నిందితుడికి 51 ఏళ్ల జైలుశిక్ష

### సిఎం రేవంత్ రెడ్డిది
## బజారు భాష

- ప్రజలను మభ్య పెట్టేదకు ఎత్తులు
- ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని గుర్తించాలి
- మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు మధుసూధనాచారి, జోగు



హైదరాబాద్,ఆగస్ట్26( వెలుతురు):

సీఎం రేవంత్ రెడ్డి బజారు భాషను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి

## దొంగ ఓట్లను తొలగించి అసెంబ్లీ ఎన్నికలకు వెళదామా?



ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

- కాంగ్రెసోళ్లు కన్పిస్తే రాళ్లతో కొట్టేంత కోపంతో ప్రజలున్నారు
- ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న పార్టీ కాంగ్రెస్
- 20 నెలల పాలనలో పంచాయతీలకు పైసలియ్యని ఏకైక పార్టీ కాంగ్రెస్సే
- పంచాయతీలకు నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమే
- కేంద్ర నిధుల కోసమే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలనుకుంటున్నారు
- వార్డు సభ్యుడిగా కూడా గెలవలేని మహేశ్ గౌడ్ కు దొంగ ఓట్ల గురించి ఏం తెలుసు?
- దొంగ ఓట్లతో గెలిచాననడమంటే కరీంనగర్ ప్రజలను అవమానించినట్లే
- మహేశ్ గౌడ్ ను చూస్తే గజినీ సినిమా గుర్తుకొస్తుంది
- నన్ను బీసీ అన్నది ఆయనే... ఇప్పుడు దేశ్ ముఖ్ అని అంటున్నది ఆయనే
- బీసీ వ్యక్తిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెడితే ఓడగొట్టాలని చూస్తోంది కాంగ్రెస్సే
- ఎన్నికలొస్తే టోపీలు పెట్టుకుని మసీదుల్లో ప్రార్థనలు చేస్తూ ఓట్లడిగే బిచ్చగాళ్లు మీరే
- ఎన్నికలున్నా లేకున్నా హిందూ సమాజం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం పోరాడే పార్టీ బీజేపీ
- నేను హిందూ ఓటు బ్యాంకుతోనే కరీంనగర్ లో భారీ మెజారిటీతో గెలిచా
- తెలంగాణలోనూ హిందూ ఓటు బ్యాంకును తయారు చేస్తా
- తెలంగాణలోకి వచ్చిన రోహింగ్యాలంతా 2014కు పూర్వం వలస వచ్చిన వాళ్లే
- ఆనాడు అధికారంలో ఉన్నది కాంగ్రెస్సే
- రోహింగ్యాలకు రేషన్ కార్డులు, ఓటర్ కార్డులిచ్చి ఓటు బ్యాంకు చూస్తోంది కాంగ్రెస్సే
- శాంతి భద్రతల అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిది
- రోహింగ్యాలను విదేశాలకు పంపించాలని చెప్పినా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పట్టించుకోలేదు
- వాస్తవాలు తెలియకుండా మాట్లాడే మూర్ఖులు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- పీసీసీ అధ్యక్షుడిపై, కాంగ్రెస్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ బండి సంజయ్

### విశాఖలో రెండు యుద్ధనౌకలు
## జాతికి అంకితం

- ఆపరేషన్ సిందూర్ ముగియలేదన్న రాజ్‌నాథ్



## వరద ప్రవాహాలతో ప్రాజెక్టులు నింపండి

- రాయలసీమలో చెరువులన్నీ జలాలతో కళకళలాడాలి
- జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, వెలుతురు ఆగస్టు 25:

కృష్ణా, గోదావరి నదుల్లో ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఎగువ నుంచి కొనసాగుతున్న ప్రవాహాలతో ప్రాజెక్టులన్నీ పూర్తిగా నింపాలని సూచించారు. రాష్ట్రంలోని చెరువులన్నీ నిండేందుకు తగిన ప్రణాళికలు చేయాలని అన్నారు. ప్రత్యేకించి

## మారుతున్న కాలానుగుణంగా బ్యాంకర్లు మారాలి




- రైతులు,ప్రజలకు రుణాల విషయంలో తీరు మార్చుకోవాలి
- ప్రజలను నియంత్రించేలా బ్యాక్ పాలసీలు ఉండరాదు
- స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీట్‌లో సిఎం చంద్రబాబు

అమరావతి,ఆగస్ట్26( వెలుతురు):

రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బ్యాంకుల నిర్ణయాలు ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లు తమ తీరు మార్చుకోవాల్సి ఉందన్నారు. జీఎస్టీలో

(మొదటి పేజీ తరువాయి..)

## ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనొ పాల్గొన్నారు. భారత్ స్వాలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తొషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷ఔర బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ-విటారా తయారీకి రూ.2,100 కోట్లు- వెచ్చించినట్లు- మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు- తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు- వివరించారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు-లోకి తేనున్నట్లు- చెప్పారు.

## నేడు ఖైరతాబాద్ వినాయకుడికి ప్రాణప్రతిష్ట

వస్తుంటారు. ఇక వారాంతపు రోజులైన శని, ఆదివారాల్లో ఈ సంఖ్య 3 నుంచి 5 లక్షల వరకు ఉంటుంది. ఈసారి ఇంతకు మించి భక్తులు వస్తారనే అంచనాల నేపథ్యంలో ఖైరతాబాద్ గణపతి వద్ద పోలీసులు ఎప్పుడూ లేనంత బందోబస్తును నిర్వహించనున్నారు. ఈ విషయమై సైఫాబాద్ ఏసీపీ ఆర్. సంజయ్‌కుమార్ వివరాలను మీడియా ప్రతినిధులకు వెల్లడించారు. ఇక్కడ ఆరుగురు డీఎస్పీలు, 23 మంది ఇన్‌స్పెక్టర్లు, 52 మంది ఎస్‌ఐలు, 150 మంది కానిస్టేబుళ్లు, 50 మంది మహిళా కానిస్టేబుళ్లు, 22 ప్లటూన్ల సిబ్బందిని వినయోగిస్తున్నట్లు- తెలిపారు. ప్రతి రోజూ తరచుగా డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేస్తాయని, 60 సీసీ కెమెరాల ద్వారా భక్తుల భద్రతను సమీక్షిస్తామని తెలిపారు. అన్ని మార్గాల్లో డోర్ ఫ్రేం, హ్యాండ్ మెటల్ డి-టె-క్టర్లతో భక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకే దర్శనానికి అనుమతి ఉంటుందన్నారు. భక్తులు విలువైన ఆభరణాలను, వస్తువులను తీసుకొని రాకూడదని తెలిపారు. ఉత్సవ కమిటీల ప్రతినిధులు అతిథులు, వీఐపీలను సాధ్యమైనంత వరకు ఉదయం నుంచి మధ్యాహ్నంలోపే వచ్చేలా ఆహ్వానించాలని కోరారు. ఉత్సవ కమిటీ- తరపున 100 మంది ప్రైవేట్ సెక్యూరిటీ-సిబ్బందిని తమకు అందించాలని పోలీసులు కోరారు. తమ సిబ్బందికి అదనంగా వారి సేవలను 3 షిఫ్టుల్లో వాడుకుంటామని, మొత్తం 100 మందిని తమకు అప్పగిస్తే వారికి పోలీసు అధికారులు అవసరం మేరకు వినియోగించుకుంటారని ఏసీపీ సంజయ్ కుమార్ తెలిపారు. ఖైరతాబాద్‌లో బుధవారం బడా గణేశ్ కొలువు దీరనున్నాడు. గణనాథుడిని చూసేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి రానున్నారు. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ చుట్టుపక్కల పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఖైరతాబాద్, షాదన్ కాలేజీ, నిరంకారి, ఓల్డ్ పీఎస్ సైఫాబాద్, మింట్‌కాంపౌండ్, నెక్లస్ రోటరీ వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు ఎక్కువ అని తెలిపారు. ఈ నేపథ్యంలో పది రోజులపాటు- వాహనాలు దారిమళ్లింపులు ఉంటాయని చెప్పారు. ఈ నేపథ్యంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని సూచించారు.

## సాదాబైనామాల పరిష్కారానికి
# దారి చూపిన భూభారతి

చట్టంలో ఈ దరఖాస్తుల పరిష్కారానికి మార్గం చూపించలేదని విమర్శించారు. ఫలితంగా 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని దీనిపై కొంతమంది హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. సాదా బైనామాల దరఖాస్తులను పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలన్న ఆలోచనతో తమ ప్రభుత్వం నిరంతరం హైకోర్టులో కేసుకు ముగింపు లభించేలా కృషి చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఈ సమస్యకు పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను పొందుపరిచిందని తెలిపారు. సాదా బైనామాల దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని మంగళవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన గ్రౌండ్ వర్క్ పూర్తి చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం అక్రమంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళాఖాతంలో కలిపేశామని, దేశంలోని 18 రాష్ట్రాలలో అధ్యయనం చేసి భూభారతి -2025 చట్టాన్ని రూపొందించామన్నారు. రోల్ మోడల్‌గా నిలిచిన ఈ భూభారతి చట్టం మేరకు రైతన్నల , ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సదస్సులు నిర్వహించగా 8.60 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలపారు. ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపించే తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు.

## ఫోక్సో కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

**నల్గొండ,ఆగస్ట్26( వెలుతురు):**
బాలికపై అత్యాచారం కేసులో నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి 51 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి తీర్పు వెలువరించారు. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై 2021లో తిప్పర్తి పీఎస్‌లో మహ్మద్ ఖయ్యూమ్ అనే వ్యక్తిపై పోక్సో కేసు నమోదైంది. 2022 నుంచి జిల్లా కోర్టులో వాదనలు కొనసాగగా.. తాజాగా తీర్పు వెల్లడైంది. అంతేకాదు.. 85 వేలు జరిమానా విధిస్తూ బాధితురాలికి 7 లక్షల పరిహారం అందించాలని నల్గొండ జిల్లా కోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు ఖయ్యూంకి ఈ కఠిన కారాగార శిక్షను కోర్టు విధించింది. తిప్పర్తి గ్రామం, మండలానికి చెందిన నిందితుడు ఖయ్యూంను ఎస్సీ ఎస్టీ కోర్ట్ జడ్జి రోజా రమణి దోషిగా తేల్చారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో బలమైన సాక్ష్యాధారాలను తిప్పర్తి ఎస్‌ఐ శంకర్ దాఖలు చేశారు. జడ్జి రోజా రమణి ఈ తరహా తీర్పును వెలువరించడం ఈ నెలలో ఇది రెండోసారి. బాలికను అత్యాచారం చంపేసిన వ్యక్తికి నల్గొండ పోక్సో కోర్టు ఉరి శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2013లో ఈ ఘటన జరిగింది. నల్గొండ హైదర్ఖాన్ గూడలోని ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న 11 ఏండ్ల బాలికపై మాన్యం చెల్కకు చెందిన మహ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. రేప్ చేసిన విషయం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో బాలిక మెడకు చున్నీ బిగించి హత్య చేశాడు. తర్వాత డెడ్ బాడీని డ్రైనేజీలో పడేశాడు. ఈ ఘటన 2013, ఏప్రిల్ 28న జరిగింది. బాలిక కనిపించకపోవడంతో పేరెంట్స్ నల్గొండ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశాక విచారించిన పోలీసులు.. 2015లో చార్జిషీట్ దాఖలు చేశారు. పదేండ్ల పాటు-సుదీర్ఘ వాదనలు, వాయిదాలు కొనసాగాయి. నిందితుడు ముక్రంను పోక్సో కోర్టు దోషిగా తేల్చింది. దీంతో నిందితుడు ముక్రంకు ఉరిశిక్ష విధిస్తూ పోక్సో కోర్టు ఇన్ ఛార్జి జడ్జి జస్టిస్ రోజా రమణి తీర్పు వెలువరించారు. దీంతో పాటు- రూ.1.10 లక్షల జరిమానా విధించారు. బాలిక ఫ్యామిలీకి రూ.10 లక్షలు పరిహారం అందించాలని తీర్పులో పేర్కొన్నారు.

## స్థానిక ఎన్నికలపై కసరత్తు

ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మధ్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ- జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు,కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ-లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ-. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది . సబ్ కమిటీ- ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది.

# గవర్నర్లకు విచక్షణాధికారం

(మొదటి పేజీ తరువాయి..)
ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజేఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

## బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర



కలసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు విరామం తీసుకున్న వోట్ అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివారం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీమాట్లాడుతూ..బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నామన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.

## జగన్ అక్రమాస్తుల కేసులో
# వాన్‌పిక్‌కు చుక్కెదురు

**- ఛార్జిషీటులో పేరును తొలగించాలన్న పిటిషన్ కొట్టివేత**



**హైదరాబాద్,ఆగస్ట్26( వెలుతురు):**
జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ ఛార్జ్‌షీట్ నుంచి తమ సంస్థ పేరును తొలగించాలంటూ వాన్‌పిక్ దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. గతంలో వాన్‌పిక్ పేరును సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. ప్రస్తుతం ఈ కేసు నాంపల్లి సీబీఐ కోర్టులో విచారణలో ఉంది. అయితే, 2022 జులైలో వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. తమ వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను అనుమతించారని వాదించింది. సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం మరోసారి పిటిషన్‌ను విచారించాలని హైకోర్టును ఆదేశించింది. ఈ నేపథ్యంలో మరోసారి వాన్‌పిక్ ప్రాజెక్టుపై వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. పిటిషన్‌ను కొట్టివేసింది.

# దొంగ ఓట్లను తొలగించి అసెంబ్లీ ఎన్నికలకు వెళదామా?

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 26:**
దొంగ ఓట్లతో బీజేపీ నేతలు గెలిచారంటూ పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. "అధికారంలోకి ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కాబట్టి వెంటనే దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టండి. ఆ దొంగ ఓట్లను తొలగించాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండి. ఆ తరువాత అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికల్లో వెళ్లండి. ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా. దీనికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమా?"అంటూ సవాల్ విసిరారు. పార్లమెంట్ ఎన్నికల్లో 2 లక్షల 25 వేల భారీ మెజారిటీతో గెలిపిస్తే దొంగ ఓట్లంటూ కరీంనగర్ ప్రజలను కాంగ్రెస్ అవమానిస్తోందని మండిపడ్డారు. ఈ దేశంలో 20 నెలల పాలనలో పంచాయతీలకు నయాపైసా ఇయ్యని పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ మాత్రమేనని విమర్శించారు. పంచాయతీలకు అప్పుడైనా, ఇప్పుడైనా నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమేనన్నారు. ఆ కేంద్ర నిధుల కోసమే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించుకుంటున్నారే తప్ప ఎన్నికలు జరపాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేనేలేదని అన్నారు. మంగళవారం రోజున కరీంనగర్ వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మీడియా ప్రతినిధులు కలిసి మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా స్పందిస్తూ మహేశ్ గౌడ్ పైనా, కాంగ్రెస్ నేతలపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏమన్నారంటే... మహేశ్ గౌడ్ పై నాకు వ్యక్తిగత కక్ష లేదు. ఆయన ఏం మాట్లాడారో ఆయనకే తెలియనట్లుంది. ఒక్కసారైనా వార్డు మెంబర్ గానో, ప్రజాప్రతినిధిగానో గెలిచి ఉంటే ఓట్ల చోరీ సంగతి తెలిసేది. ఆయన ఒక్కసారి కూడా వార్డు మెంబర్ గా కూడా గెలవని వ్యక్తి. ఓట్ల చోరీ సంగతి ఆయనకేం తెలుసు? కరీంనగర్ లో ఒక ఓటు వేసి జగిత్యాలలో మరో ఓటు చొప్పదండిలో ఇంకో ఓటు వేయడం సాధ్యమైతదా? ఆయన ఎట్లా మాట్లాడతారు? నన్ను కరీంనగర్ ప్రజలు 2 లక్షల 25 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించారు. ఆయనేమో దొంగ ఓట్లతో గెలిచారని చెప్పి కరీంనగర్ ప్రజలను అవమానిస్తున్నారు. నేను సవాల్ చేస్తున్నా. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కదా. దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టి వాటిని తొలగించాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండి. ఆ తరువాత అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్దాం. ఒకవేళ కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా. కాంగ్రెస్ నేతలు ఊళ్లలోకి పోతే రాళ్లతో కొట్టేంత కోపంతో జనం ఉన్నారు.

గ్రామ పంచాయతీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పైసా అయినా ఇచ్చిందా? నాకు తెలిసినంత వరకు 20 నెలల పాలనలో పంచాయతీలకు ఒక్కపైసా కూడా ఇయ్యని పార్టీ కాంగ్రెస్ పార్టీ. రేపు పంచాయతీ ఎన్నికలు సైతం కేంద్ర నిధుల కోసమే నిర్వహిస్తున్నారే తప్ప ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనే కాంగ్రెస్ కు లేదు. పంచాయతీలకు నిధులు ఇస్తోంది కేంద్ర ప్రభుత్వమే. మహేశ్ గౌడ్ ను చూస్తే గజిని సినిమా గుర్తుకొస్తుంది. హీరోకు 15 నిమిషాలకు మించి ఏదీ గుర్తుండదు. మహేశ్ గౌడ్ కూడా గజనీ లెక్క తయారైండు. ఆయనే నన్ను బీసీ అన్నడు. బండి సంజయ్ బీసీ కాబట్టే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తొలగించారని మాట్లాడిండు. ఇప్పుడు మళ్లీ ఆయనే నన్ను దేశ్ ముఖ్ అని అంటున్నడు. ఆయన ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్థం కావడం లేదు. బీసీ అంటూ బీసీ నాయకుడినే విమర్శిస్తారు. బీసీ రిజర్వేషన్ల అని చెప్పి ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తారు. బీసీని ఉప రాష్ట్రపతి చేస్తే ఆయనను ఓడగొట్టాలని చూస్తరు. ఓడిపోతారని తెలిసి రెడ్డి అభ్యర్థిని ఉపరాష్ట్రపతి బరిలో దింపుతున్నారు. చివరకు ఆ సామాజికవర్గం వాళ్లు కూడా కాంగ్రెస్ ను తిడుతున్నరు. కరీంనగర్ లో చాలా మంది మైనారిటీ ఇండ్లలో వందల కొద్ది దొంగ ఓట్లున్నాయి. వాటిని తొలగించాలని మాజీ మేయర్ సునీల్ రావు ఫిర్యాదు చేశారు. మైనారిటీ ఓట్లు ఏ పార్టీలకు పడతాయో మీకు తెలుసు. ఆ దొంగ ఓట్లు వేసుకున్నా గెలవలేకపోయిన పార్టీ కాంగ్రెస్. దొంగ ఓట్లతో గెలవాలనుకుంటే 8 ఎంపీ సీట్లు మాత్రమే బీజేపీ ఎందుకు గెలుస్తుంది. మొత్తం ఎంపీ స్థానాలను గెలుచుకునే వాళ్లం కదా? కర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎట్లా అధికారంలోకి వస్తుంది? గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 8 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి? నేను దొంగ ఓట్లతో గెలిచి ఉంటే ఎన్నికలైపోయిన వెంటనే ఎలక్షన్ కమిషన్ కు ఎందుకు ఫిర్యాదు చేయలేదు? ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడితే ఎట్లా? నాకు తెలిసినంత వరకు ఆయనకు (మహేశ్ గౌడ్) భద్రత ఇవ్వడం లేదట. బండి సంజయ్ ను తిడితే బీజేపీ నాయకులు ధర్నాలు చేసి అడ్డుకుంటారు. ఆందోళనలు చేస్తారు కాబట్టి అప్పుడైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తనకు భద్రతను పెంచుతుందనే ఉద్దేశంతోనే ఆయన మాట్లాడినట్లు కన్పిస్తోంది. మతం పేరు చెప్పి ఓట్లు అడిగే బిచ్చగాళ్లు బీజేపీ నాయకులని ఆయన అంటుంటే నవ్వొస్తుంది. ఎన్నికలున్నా లేకున్నా హిందూ సమాజం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం బరాబర్ బీజేపీ కొట్లాడతది. బైంసాలో పేద హిందువుల ఇంగ్లను తగలబెట్టినప్పుడు ఈ కాంగ్రెసోళ్లు ఎటు పోయారు? గోహత్యలు జరుగుతుంటే ఎటు పోయారు? అనేక మంది హిందువులపై పీడీ యాక్టులు పెట్టి వేధిస్తుంటే ఎందుకు మాట్లాడటం లేదు? మక్కా యాత్రకు పోయే ముస్లింలకు డబ్బులిచ్చి అన్ని సౌకర్యాలిచ్చి పంపుతున్నారు. అయ్యప్ప భక్తులను పట్టించుకోరు. చివరకు గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలంటే రోడ్డుకు అడ్డం ఉందని, సౌండ్ పెట్టొద్దని, ర్యాలీలు చేయొద్దంటూ రకరకాల షరతులు పెడుతూ ఇబ్బంది పెడుతున్నరు. మేం బరాబర్ గణేశ్ ఉత్సవాల్లో సౌండ్ పెడతాం. చట్టానికి లోబడి ఉత్సవాలు జరుపుకుంటాం.
ఓట్ల కోసం బిచ్చమెత్తుకునే బతుకు కాంగ్రెస్ దే. ఎన్నికలొస్తున్నయంటే టోపీలు పెట్టుకుని మసీదులకు పోయి ప్రార్థన చేస్తున్నట్లు నటించడమే కాదు జీవించే పార్టీ కాంగ్రెస్. ఇఫ్తార్ విందులిస్తూ నటించేది కాంగ్రెస్ నేతలు. సనాతన ధర్మం, హిందు ధర్మ పరిక్షణ కోసం మాట్లాడితే బిచ్చమెత్తుకున్నట్లా? అట్లయితే నేను చెబుతున్నా..నేను కరీంనగర్ ఎంపీగా గెలిచానంటే అది హిందూ ఓట్లతోనే. ఆ విషయాన్ని బరాబర్ చెబుతా. గల్లా ఎగరేసుకుని గర్వంగా చెబుతా తెలంగాణలోనూ హిందూ ఓటు బ్యాంకును తయారు చేస్తాం. కేంద్ర హోం బాధ్యతలు చూస్తున్న బండి సంజయ్ రోహింగ్యాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని కొందరు అవగాహన లేని ఫాల్తుగాళ్లు మాట్లాడుతున్నరు. రోహింగ్యాలు 2014కు ముందు ఇతర దేశాల నుండి అక్రమంగా వలస వచ్చారు. అప్పుడు అధికారంలోకి ఉన్నది కాంగ్రెస్సే. మోదీ ప్రభుత్వం వచ్చాక అక్రమ వలసను నిరోధించేందుకు సరిహద్దు ప్రాంతాల్లో ఫెన్సింగ్ నిర్మిస్తోంది. లా అండ్ ఆర్డర్ రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉంటోంది. రోహింగ్యాలను పంపాలని చెబుతుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు సహకరించలేదు. పైగా ఓటు బ్యాంకు కోసం ఓటర్ కార్డులిచ్చి, రేషన్ కార్డులిచ్చి, ఇండ్లు ఇచ్చి వాళ్లను పెంచి పోషిస్తున్నరు. పాకిస్తాన్ నుండి వచ్చి రోహింగ్యాలు ఇండియాకు, పాకిస్తాన్ కు యుద్దం జరిగితే ఎవరికి మద్దతిస్తారు? పాకిస్తాన్ కు మద్దతిచ్చే వాళ్లను ఓటు బ్యాంకు కోసం పెంచి పోషిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏమనాలి? కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక అక్రమ వలసలు లేకుండా నిరోధిస్తున్నాం. పాస్ పోర్టు, వీసా గడువు ముగిసిన తరువాత విదేశీయులందరినీ వాళ్ల దేశాలకు పంపిస్తున్నాం. ఇది తెలియని మూరు?లు బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ఉన్నారు కదా...ఆయనెందుకు రోహింగ్యాలపై చర్యలు తీసుకోలేదంటూ మూర?ంగా మాట్లాడుతున్నరు. వాళ్లు ఈ ముందు ఈ విషయాలు తెలుసుకుంటే మంచిది.

## సిఎం రేవంత్ రెడ్డిది
# బజారు భాష

అన్నారు. మంగళవారం తెలంగాణభవన్ లో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. ఫామ్‌హౌజ్‌లో మానవ మృగాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం తీవ్రమైన విషయమన్నారు. కేసీఆర్‌కు, తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని మధుసూదనాచారి డిమాండ్ చేశారు. అహింస పద్ధతుల్లో తెలంగాణ తెచ్చిన మరో గాంధీ కేసీఆర్ అని అన్నారు. మృగత్వానికి ప్రతిరూపాలు కాంగ్రెస్ పాలకులే అని చెప్పారు. ఎమర్జెన్సీ పెట్టి ప్రజలతో హాహాకారాలు చేయించిన ఇందిరాగాంధీ మృగత్వానికి ప్రతీక అన్నారు. నాడు ఢిల్లీలో టర్క్ మెన్ గేట్ దగ్గర వెలాది పేదల ఇండ్లు కూల్చిన మృగత్వం కాంగ్రెస్ పార్టీ సొంతమని విమర్శించారు.1969 ఉద్యమంలో వందలాది మందిని పొట్టన పెట్టు-కున్న మృగత్వం కాంగ్రెస్ పార్టీదేనని, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మృగత్వం ఆనవాళ్లను వంట పట్టించుకున్నారని మధుసూదనాచారి విమర్శించారు. హామీలను నెరవేర్చడం చేతగాకనే సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి భాష మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణను సువర్ణ తెలంగాణగా మార్చిన కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. తెలంగాణలో ప్రధాన సమస్యలన్నింటిని కేసీఆర్ పరిష్కరించారని అన్నారు. సీఎం రేవంత్‌కు అధికారంతో ఒళ్ళు కొవ్వెక్కిందని మధుసూదనాచారి ఆగ్రహం వ్యక్తంచేశారు. అందుకే బలుపు మాటలు మాట్లాడు తున్నారని విమర్శించారు. సీఎం మాటలకు విశ్వసనీయత లేదని అన్నారు. అది నోరా.. మోరా..? అని మండిపడ్డారు. యూరియా ఇవ్వని అసమర్థుడు రేవంత్ రెడ్డి అని చెప్పారు. గతంలో ఏ కాంగ్రెస్ సీఎం ఇంత నీచమైన భాష మాట్లాడలేదన్నారు. రేవంత్ రెడ్డి ఓయూను స్టాన్‌ఫర్డ్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ-లు చేస్తాననడం హాస్యాస్పదమన్నారు. ప్రజలను క్షోభ పెడుతూ రేవంత్ మాయమాటలు చెబుతున్నారని మధుసూదనాచారి మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వంద సీట్లు- గెలుస్తామంటున్నాడని, ముందుగా పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిపించుకోవాలి సవాల్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోతే సీఎం రేవంత్ రెడ్డికి రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు. ప్రగతి భవన్ కంచెలు తీశామని చెబుతూ ఓయూలో కంచెలు ఎందుకు ఏర్పాటు చేశావని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సీఎం పోస్టుకు గౌరవం పెంచేలా మాట్లాడాలని, పిచ్చి వాగుడు వాగితే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవర్తన ఏమాత్రం బాగలేదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు. రేవంత్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా కాళేశ్వరం పాట పాడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థుల దగ్గరకు వెళ్లి కూడా కేసీఆర్ గురించి మాట్లాడుతున్నారని, నిత్యం కేసీఆర్‌ను తలుచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ప్రవర్తన వల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటు-ందని జోగు రామన్న మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో కట్టిన భవనాలకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నారని, ఆయన కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీ ఏమీ లేదని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా విఫలమయ్యారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

## హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో గణేష్ మట్టి విగ్రహాల పంపిణీ.




**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 26:** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ గణేష్ మట్టి విగ్రహాలను పూజించాలని HMDA చీఫ్ ఇంజనీర్ రవీందర్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, HMDA SE అప్పారావు, DE గణేష్ లతో కలిసి సిఈ గణేష్ ప్రతిమలను పంపిణీ చేశారు. ప్రతి ఏటా వినాయక చవితి సందర్భంగా హెచ్ఎండిఏ అందించే గణేష్ మట్టి విగ్రహాలను ఈసారి కూడా రెండు రోజుల పాటు ప్రెస్ క్లబ్ సభ్యులకు అందజేశారు. హైదరాబాద్ జంట నగరాల్లో హెచ్ఎండిఏ మొత్తం లక్ష వరకు గణేష్ మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తుంది.ఇందులో భాగంగా జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ లో రెండు వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయమని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు పక్కనపెట్టి మట్టితో చేసిన గణేష్ ప్రతిమలను పూజించాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి రాజేష్, ఈసీ మెంబర్ బాపు రావు , హెచ్ఎండి ఇంజనీర్లు గణేష్, అశి తోష్, తదితరులు పాల్గొన్నారు

## 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

**- కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం**

**హైదరాబాద్,ఆగస్ట్26( వెలుతురు):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు రోజు అంటే 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే బిసి రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై మరోమారు చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు– తెలుస్తోంది. ఈ సమావేశాల్లోనే సభ్యులందరికీ కమిషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం అందించనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు 5 రోజుల పాటు– నిర్వహించే అవకాశం ఉన్నట్లు– తెలుస్తోంది. అయితే దీనిపై అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది.

## 9 ఏళ్ళు గా తీవ్ర అనారోగ్యంతో ఉన్న బాలికకు జగ్గారెడ్డి చేయూత..

**- 3 లక్షల ఆర్థిక సహాయం చేసిన జగ్గారెడ్డి..**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:** హైదరాబాద్ లో కార్పోరేట్ ఆసుపత్రిలో బాలిక చికిత్స కు సహాయం చేస్తానని హామీ ఇచ్చిన జగ్గారెడ్డి.. 9 ఏళ్ళు గా తీవ్ర అనారోగ్యంతో ఉన్న బాలికకు జగ్గారెడ్డి చేయూత.. 3 లక్షల ఆర్థిక సహాయం చేసిన జగ్గారెడ్డి.. తమ ధీన స్థితిని గాంధీ భవన్ మీడియా కు చెప్పడం తో విషయాన్ని జగ్గారెడ్డి కి చేరవేసిన గాంధీ భవన్ మీడియా.. మహబూబాబాద్ జిల్లా ,కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి చెందిన సుష్మ 9 సంవత్సరాల వయస్సు లో అనారోగ్యానికి గురైంది.. దసరా పండగ సంధర్భంగా అమ్మమ్మ ఇంటికి వెల్లిన సుష్మ... అనుకోకుండా జరిగిన పొరపాటు తో చపాతీ పండి లో చీమల మందు కలిసిన చపాతీ తిని తీవ్ర



అనారోగ్యం పాలైంది.. గత 9 సంవంత్సరాలు గా మంచానికే పరిమితమైంది సుష్మ.. ఆర్థిక స్తోమత లేకపోవడంతో తండి చెవుగాని మహేష్ ,కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్స అందించలేకపోయారు.. విషయం తెలుసుకున్న జగ్గారెడ్డి... తండ్రి మహేష్ ను పిలిపించి నేనున్నానంటూ భరోసా ఇచ్చారు.. డాక్టర్ చంద్రశేఖర్ తో మాట్లాడి అన్ని రకాల వైద్య పరిక్షలు చేసి ...ఎలాంటి వైద్యం చేస్తే పాప మళ్ళీ లేచి నడవగలదో చెప్పాలని సూచించిన జగ్గారెడ్డి.. సర్జరీ లాంటి చికిత్స అవసరం అయితే తాను మరికొంత ఆర్థిక సహాయం చేయడమే కాకుండా సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి పూర్తి వైద్య ఖర్చు లు ప్రభుత్వం భరించేలా చూస్తానని హామీ ఇచ్చిన జగ్గారెడ్డి.. జగ్గారెడ్డి 3 లక్షల ఆర్థిక సహాయం చేస్తూ... సుష్మ ఆరోగ్యానికి తమవంతుగా ఆర్థిక సహాయం చేయాలని కోరారు.. ఆర్థిక సహాయం చేయాలనుకునే వారు తండ్రి మహేష్ నెంబర్ ను 9553461480 కాంట్రాక్టు చేయాలని కోరారు..

## వరద ప్రవాహాలతో ప్రాజెక్టులు నింపండి

రాయలసీమలోని చెరువుల్ని తక్షణం నింపేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో జల వనరుల శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. సముద్రంలోకి వృధాగా పోతున్న నీటిని కాలువల ద్వారా మళ్లించి చెరువుల్లోకి పంపాలని సూచించారు. ప్రధాన కాలువల నుంచి ఫీడర్ కెనాల్స్ కు ఉన్న అడ్డంకులను సరిచేసి నీటిని సరఫరా చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అడ్డంకులు తొలగించి నీరిస్తేనే ప్రజలకు, రైతులకు ప్రయోజనం కలుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. కుప్పం వరకూ నీళ్లు తీసుకెళ్లినట్టే.. మిగతా ప్రాంతాలకూ నీరు వెళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు. సముద్రంలోకి వృధాగా ప్రవాహాలు వెళ్తుంటే బాధ కలుగుతోందని సీఎం అన్నారు. వరద నీటిని సద్వినియోగం చేసుకుంటేనే రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుందన్నారు. రాయలసీమలోని చెరువులు నింపేందుకు ఎంత నీరు అవసరం, ఎక్కడెక్కడ అడ్డంకులు ఉన్నాయన్న అంశాలను గుర్తించి వాటిని సరి చేయాల్సిందిగా సీఎం సూచించారు. తెలుగు గంగ, కుందూ నదుల విస్తరణ జరిగితేనే నీటిని దిగువన రిజర్వాయర్లకు తరలించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు. ప్రస్తుతం హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి రాయలసీమలోని జిల్లాలకు నీరు అందుతోందని.. సోమశిల, కండలేరు రిజర్వాయర్లను త్వరగా నింపాలన్నారు. కుప్పం, పలమనేరు, పుంగనూరు, మదనపల్లిలో ఉన్న చెరువులను ఈ నీటి ద్వారా నింపాలన్నారు. నిప్పుల వాగు, కుందూ విస్తరణ ద్వారా 35 టీఎంసీల నీటిని తరలించేందుకు ఆస్కారం ఉందని అధికారులు వివరించారు. మరో మూడు రోజుల్లో సోమశిల రిజర్వాయర్ నిండుతుందని, కండలేరు రిజర్వాయర్ నింపేందుకు మరికొంత సమయం పట్టే అవకాశముందని తెలిపారు. జీడిపల్లి నుంచి పీఏబీఆర్ కు అక్కడి నుంచి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లను నింపాలని సీఎం సూచించారు. మరోవైపు రాష్ట్రంలో భూగర్భ జలాలు రీఛార్జి చేసే అంశంపై కూడా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో భూగర్భ జలాల సగటు నీటి మట్టం 9.92 మీటర్ల లోతున ఉన్నట్టు అధికారులు వెల్లడించారు.

## పోలవరం ఎడమ కాలువ పనుల్లో వేగం పెంచండి

పోలవరం ఎడమకాలువ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిధులకు ఇబ్బంది లేదని పనులు వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలన్నారు. వంశధార– నాగావళి, చంపావతి నదులను అనుసంధానిం చేందుకు ఏం పనులు చేపట్టాలన్న అంశాన్ని గుర్తించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రూల్స్ కోసం కాదు రిజల్ట్స్ కోసం పనిచేయాలని సీఎం అధికారులకు సూచించారు. గాలేరు నగరి ద్వారా కడపకు, పేరూరు– బీటీపీ ద్వారా హిందూపూర్ కు, మదనపల్లె, తంబళ్లపల్లిలకు అడవిపల్లి రిజర్వాయర్ నుంచి చిత్తూరు వరకూ నీళ్లు తీసుకెళ్లేందుకు ఏం చేయాలన్న దానిపై బ్లూప్రింట్ సిద్దం చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఆ శాఖ సలహాదారు వేంకటేశ్వరరావు, ఈఎన్సీ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## విశాఖలో రెండు యుద్ధనౌకలు జాతికి అంకితం

**విశాఖపట్నం,ఆగస్ట్26( వెలుతురు):** ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. పాక్ ఉల్లంఘనలరకు పాల్పడితే మరోమారు బుద్ధి చెప్పడానికి సైనిక బలగాలు సిద్దంగా ఉన్నాయని అన్నారు. కొత్తగా తయారు చేసిన యుద్ధ నౌకలు 'ఉదయగిరి', 'హిమగిరి'లను విశాఖపట్నంలో ఏర్పాటు– చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు. ఈ నౌకలను డిజైన్, స్టెల్త్, ఆయుధాలు, సెన్సార్ వ్యవస్థల్లో అత్యాధునిక సాంకేతికతో తయారు చేశారు. దేశంలోని వేర్వేరు షిప్‌యార్డులలో నిర్మించిన రెండు ఫ్రంట్‌లైన్ సర్ఫేస్ యుద్ధ నౌకలను ఒకేసారి జాతికి అంకితం చేయడం ఇదే ప్రథమం. బ్లూ వాటర్ పరిస్థితుల్లో రక్షణ బాధ్యతలను నిర్వర్తించే సామర్థం ఈ నౌకల సొంతం అని తెలిపారు. ఈ రెండు నౌకలు బహుళ పాత్రలు పోషించనున్నాయని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. స్వదేశీ యుద్ధనౌక సామర్థ్యానికి ఈ నౌకలు ప్రతీక. ఆత్మనిర్భర్ భారత్‌కి ఇవి నిదర్శనం. సాంకేతిక పరిజ్ఞానం ఈనౌకల తయారీలో ప్రతిబింబిస్తోంది. 2050 నాటికి 200 యుద్ధనౌకలు నిర్మాణం చేస్తాం అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

## మారుతున్న కాలానుగుణంగా బ్యాంకర్లు మారాలి

సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చిందని. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయని.. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదని తెలిపారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సిఉందని చెప్పారు. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశమైంది. 231 ఎస్– ఎల్‌బీసీలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకుల సహకారంపై చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాటు– అంశం పైనా చర్చించారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తీరు మార్చుకోవాల్సి ఉంది. కేంద్రం.. జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చింది. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజలను నియంత్రించ కూడదన్నారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రజలను ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాల్ విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి భారత్ బలమైన ఆర్థికవ్యవస్థగా తయారవుతుంది. ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కాదు. పేదలు–ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు చర్యలు చేపట్టాలి. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల కోసమే ఆలోచిస్తా. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థికసంస్థలు పని చేయాలని చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్‌ఎంఈ, ఎస్ హెచ్ జీ రంగాలు, రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలపై అధికారులతో చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాటు– అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చలు జరిపారు. ఎస్ఎల్ బీసీ సమావేశాలు.. రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలని సూచించారు. రొటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, ఇండికేటర్లు కూడా రొటీన్‌గా మారుతున్నాయని చెప్పారు. ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని అధికారులకు సూచించారు. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుందన్నారు. ఈ క్రమంలోనే ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరని, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావని వ్యాఖ్యానించారు. పేదలు– ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల గురించి తాను ఆలోచన చేస్తున్నట్లు– తెలిపారు. ఓ దశలో సంపద సృష్టి కోసం, పరిశ్రమల కోసం దావోస్ లాంటి ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగానన్నారు. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. సివిఎస్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం.. ప్రకృతి ప్రేమే...వినాయక పూజ !

భారతీయ సాంప్రదాయాలు, పండగలు అన్నీకూడా ప్రకృతితో ముడిపడి ఉన్నవే. ప్రకృతిని ఆరాధించడం మనజీవితంలో నిత్యకృత్యం. ప్రకృతితో ముడిపడి ఉన్న పంచభూతాలను ఆరాధించడం వేదకాలం నుంచే ఉంది. మట్టితో గణపతులను చేయడం, పూలూపత్రి పెట్టడం, అవన్నీ చెరువులో వేయడం వెనక ప్రకృతి పరమార్థం దాగివుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి. ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! అయితే ప్రకృతిని ఆరాధిస్తున్న మనం..దాని విధ్వంసాన్ని పట్టించుకోవడం లేదు. ప్రకృతి పరిరక్షణ చర్యలను పెద్దగా గుర్తించడం లేదు. దీనినుంచి బయటపడే మార్గాలను ఆలోచించాలి. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. గణపతి అంటే ప్రకృతి ప్రియుడు. ఆయనకు మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధన కిందకే వస్తుంది. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్య రహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల వీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. ఇవన్నీ ప్రకృతికి దగ్గరగా ఉండేలా చూడాలి. అలాగే ప్రకృతి పరిరక్షణ ద్వారా పండగల పరమార్థం తెలుసుకోవాలి. గణపతి నవరాత్రుల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని ప్రకృతి పరిరక్షణకు ఉపయో గిస్తే కరోనా లాంటి వైరస్‌లు మనలను ఏమీ చేయలేవు. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరం లోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు



చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఈ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటు చేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడకున్నవారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది. ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్‌లా కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడుకోగలం. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా వుంటాయి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. ఎలాంటి రంగులను వాడకపోవడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉండదు. ఇక వీధుల్లో ప్రతిష్టించే పెద్ద విగ్రహాల తయారీలోనూ మట్టినీ, పర్యావరణ హితమైన రంగుల్నీ వాడటం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇటువంటి విగ్రహాల వల్ల నిమజ్జన సమయంలో జలాలు కలుషితం కావని చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఈ వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా స్వచ్ఛమైన ప్రకృతి కోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పెద్ద పెద్ద చెరువులూ, తటాకాలూ, కుంటల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసి పర్యావరణానాన్ని దెబ్బతీయకుండా చేస్తే అంతకు మించిన పర్యావరణపరిరక్షణ మరోటి ఉండదు.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిజమైన స్వాతంత్ర్యం అవసరం..

**“ ఎన్ని స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకున్నా, పేదల జీవితాల్లో అసలు మార్పు రాలేదు. వందేళ్లు గడిచినా కటిక దరిద్రం, ఆకలి, నిరుద్యోగం, వ్యాధులు వారి నీడలుగా మిగిలిపోయాయి. స్వాతంత్ర్యం పేరుతో దేశం ముందుకు సాగినా, దాని అసలైన అర్థం పేదల ఇంటి గడప దాటలేదని అనిపిస్తుంది.అధికారులు, ధనవంతులు, దోపిడీదారులకే ఈ స్వాతంత్ర్యం వరంగా మారింది. ప్రభుత్వ పథకాలూ, అభివృద్ధి ప్రణాళికలూ కాగితాలపైనే ఉండి, వాస్తవానికి ధనిక వర్గాలకే మేలు చేకూర్చాయి. గగనచుంబి భవనాలు, కోట్లలో తిరిగే వ్యాపారాలు ఒక వైపు ఉంటే, బతుకుదెరువు కోసం కూలి పని చేసే లక్షలాది మంది మరో వైపు ఉంటారు. ఈ అసమానత స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మరింత పెరిగిందనే చెప్పాలి.**

స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుంచి బయటపడటమే కాదు, సామాన్యుల జీవితాల్లో న్యాయం, సమానత్వం, గౌరవం నెలకొనడం. కానీ ఈ లక్ష్యం ఇప్పటికీ నెరవేరలేదు. పేదల కష్టాలు వారి వాటా, ధనికుల లాభాలు వారి వాటా అన్నట్లు వ్యవస్థ మారిపోకుండా కొనసాగుతోంది. అందువల్ల నిజమైన స్వాతంత్ర్యం అంటే పేదల దరిద్రాన్ని తొలగించే సమాన హక్కులు కలిగిన సమాజం నిర్మించడమే. ఇక79 సంవత్సరాలు గడిచినా కూలీకి, రైతుకి, కార్మికుడికి న్యాయం జరగలేదని చెప్పక తప్పదు. దేశాన్ని నిర్మించేది వీరి చెమటతోనే. కానీ వీరికి దక్కాల్సిన కూలిరేటు, పంటకు కనీస ధర నిర్ణయించుకొనే చట్టబద్ధమైన హక్కు, చేసిన శ్రమకు తగిన జీతం అన్నీ ఇప్పటికీ కలలోనే మిగిలిపోయాయి. కూలీ ఒక రోజు 10 గంటలపాటు శ్రమించినా సరైన వేతనం అందడంలేదు. కాంట్రాక్టర్లు, మధ్యవర్తులు ఎక్కువ సంపాదిస్తారు కానీ కూలీ చెమటకు తగిన గౌరవం ఉండదు. రైతు పంట పండించడానికి ప్రాణం పెట్టి శ్రమించినా, పంట చేతికొచ్చే సరికి మార్కెట్ లో ధరలు అతనికి అనుకూలంగా ఉండవు. కనీస మద్దతు ధర (MSP) చట్టబద్ధత కోసం దశాబ్దాలుగా రైతులు పోరాటం చేస్తున్నారు, కానీ ఇంకా అది అమలులోకి రాలేదు. కార్మికులు కర్మాగారాల్లో, కట్టడాల్లో, రహదారుల్లో, గనుల్లో శ్రమిస్తున్నా, తగిన వేతనం, భద్రత, గౌరవం లభించడం అరుదు. ప్రభుత్వం ప్రకటించే కనీస వేతనాలు కాగితాల మీద ఉంటాయి కానీ వాస్తవంలో అమలు తక్కువ. ఇలా చూస్తే, స్వాతంత్ర్యం దోపిడీదారులకు, ధనికవర్గాలకు మాత్రమే లాభించింది అన్న భావన వస్తుంది. దేశం శక్తివంతమవ్వడానికి కూలీ, రైతు, కార్మికుడే పునాది. కానీ వారికీ తగిన హక్కులు, గౌరవం రాకపోతే అది నిజమైన స్వాతంత్ర్యం అని చెప్పలేము. నిజమైన స్వాతంత్ర్యం అంటే పేదవాడికి, కూలీకి, రైతుకి, కార్మికుడికి తగిన న్యాయం జరగడం.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రైతు భారతదేశ ఆత్మ అని ప్రతి నాయకుడు ప్రసంగించినా, వాస్తవం మాత్రం భిన్నంగా మారింది. నేటి పరిస్థితుల్లో రైతులు వ్యవసాయం వదిలి ఇతర ఉపాధుల కోసం పట్టణాలకు వలస వెళ్ళే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కారణం స్పష్టమే – రైతు కష్టానికి తగిన ధర రావడం లేదు, ఇన్‌పుట్ ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతుంటే, పంట దిగుబడికి తగిన గ్యారంటీ ధర రైతుకు దక్కడం లేదు. అదనంగా, వాతావరణ మార్పులు, ఎండబారిన పంటలు, వరదలు, అనూహ్యమైన వర్షాలు రైతును అప్పుల పాలయ్యేలా చేస్తున్నాయి. బ్యాంకుల రుణాలు అందక, ప్రైవేటు అప్పుల దారుల వలలో పడిన రైతు చివరకు ఆత్మహత్యకు దారితీస్తున్నాడు. స్వాతంత్ర్యం తెచ్చిన 75 ఏళ్లలో వ్యవసాయం దేశానికి పునాది అన్న నినాదం వెలవెలబోతున్నది.

రైతు కోసం పథకాలు, రుణ మాఫీలు, సబ్సిడీలు అన్నీ కాగితాల మీద ఎక్కువగా కనిపిస్తున్నా, అసలు సమస్య అయిన పంటలకు గ్యారంటీ ధర, సరైన మార్కెట్ వ్యవస్థ, ప్రకృతి విపత్తుల నుండి రక్షణ వంటి అంశాలు ఇప్పటికీ పరిష్కారం కావడం లేదు.

ఇదే కారణంగా నేటి యువ రైతు వ్యవసాయం కష్టమని భావించి పట్టణాలకు వలస వెళ్ళిపోతున్నాడు. గ్రామీణ భారతదేశం ఖాళీ అవుతోంది, రైతాంగం దెబ్బతింటోంది. ఇది స్వాతంత్ర్య భారతదేశం ఎదుర్కొంటున్న ఒక పెద్ద దుస్థితి. 79 సంవత్సరాలు గడిచాయి. కానీ ఇప్పటికీ కొన్ని కుటుంబాలు తమ సొంత ఇంటి స్థలం కొనలేని దుస్థితిలోనే ఉన్నారు. జీవనాధారం కోసం కష్టపడి పనిచేసినా, కనీసం ఒక గజం స్థలాన్ని సొంతం చేసుకోవడం వారికి కష్టసాధ్యమైపోయింది. ఇంతకాలం పాలకులు మారినా, ఎన్నో సంక్షేమ పథకాలు వచ్చినా, ఆ పేద కుటుంబాల పరిస్థితి మాత్రం మారలేదని ఇది చెబుతోంది. ప్రభుత్వాలు ఎన్నో హామీలు ఇచ్చినా, ప్రతి పేద కుటుంబానికి గృహ హక్కు కల్పిస్తామని చెప్పినా, వాస్తవానికి కోట్లాది మంది ఇంకా అద్దె ఇళ్లలోనే ఉంటున్నారు. సొంత ఇల్లు నిర్మించుకోవడానికి భూమి ఇవ్వని ప్రభుత్వాలు, ఆ పేదల కన్నీళ్లను నిర్లక్ష్యం చేసినట్టే. పట్టణాలకే పరిమితం అయిన పథకాలు, అవినీతి, రాజకీయ ప్రాధాన్యతల కారణంగా పల్లెల్లో ఇంకా స్థలం లేని కుటుంబాలు వున్నాయి. ఒకవేళ ప్రభుత్వం నిజంగా సంకల్పం చేసుంటే, ఈ 79 ఏళ్లలో ఒక్క కుటుంబం కూడా స్థలంలేకుండా ఉండేది కాదు. కాగితం మీద పథకాలు ఉండి, అమల్లో విఫలమవడం వలననే ఈ పరిస్థితి ఏర్పడింది. అందుకే ఇప్పటికీ తమ సొంత ఇల్లు నిర్మించుకోవాలన్న కలలతో కొందరు పేదలు రోజులు గడుపుతున్నారు. ఇది స్వాతంత్ర్యం పొందిన దేశానికి ఒక చేదు వాస్తవం. యువతకు స్వతంత్రంగా బ్రతికే ఉపాధి కరువుగానే ఉంది. పుస్తకాలు చదివి, డిగ్రీలు సంపాదించి, పోటీ పరీక్షలు రాసినా, సమాజంలో సరైన స్థానం సంపాదించుకునే అవకాశాలు చాలా మందికి రావడం లేదు. ప్రభుత్వాలు కొత్త ఉద్యోగాలను సృష్టించడం మానేసి, ఉన్న వాటినే క్రమంగా తగ్గిస్తూ వస్తున్నాయి. ఇంతలో ఆధునిక సాంకేతికత పేరుతో యంత్రాల వినియోగం పెంచి, చేతి పనివారి సంఖ్యను తగ్గించేస్తున్నారు.

స్వాతంత్ర్యం అంటే ప్రజలకు గౌరవం, సమానత్వం, స్వయం ఆధారిత జీవనానికి హామీగా ఉండాలి. కానీ వాస్తవం ఏమిటంటేదేశ సంపదను కొందరు ధనికులు దోచుకుంటేనే, లంచాలు తీసుకునే వారు, మధ్యవర్తులు, కాంట్రాక్టర్లు, దళారులు మాత్రమే ధనికులవుతున్నారు. నిజంగా కష్టపడే రైతు, కూలి, కార్మికుడు లేదా స్వతంత్రంగా చిన్న వ్యాపారం చేసే వ్యక్తి మాత్రం ఆ రోజు సంపాదనతో ఆ రోజే గడపాల్సిన పరిస్థితిలో ఉన్నాడు. సమాజం మొత్తం శ్రమతోనే నడుస్తుంది. కానీ ఆ శ్రమకు సరైన గౌరవం, న్యాయం ఇవ్వకపోవడం వల్ల “చదువుకున్నా ఉద్యోగం లేదు, కష్టపడ్డా భవిష్యత్ లేదు” అనే దుస్థితి పెరుగుతోంది. స్వతంత్రంగా కష్టపడే వారికి భవిష్యత్తు భద్రత ఉండదు, రేపటి కోసం పొదుపు సాధ్యం కాదు. అందుకే నిజమైన స్వాతంత్ర్యం అనేది ఉద్యోగాలు సృష్టించడంలో, ప్రతి చదువుకున్నవాడి ప్రతిభకు అవకాశాలు కల్పించడంలో, కష్టపడేవారికి గౌరవప్రదమైన జీవనం అందించడంలోనే ఉంటుంది. లేకపోతే, స్వాతంత్ర్యం అంటే కొద్దిమందికే సంపద, మిగతావారికి ఎప్పటికీ కష్టమే అన్న పరిస్థితి కొనసాగుతూనే ఉంటుంది. భారతదేశంలో చదువు, వైద్యం గత మూడున్నర దశాబ్దాలుగా క్రమంగా ప్రైవేటు ధనవంతుల చేతుల్లోకి జారిపోతున్నాయి. ఒకప్పుడు ప్రభుత్వం నిర్వహించే పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు సామాన్య ప్రజలకు ఆశ్రయంగా ఉండేవి. కానీ ఆ తర్వాతి కాలంలో ప్రభుత్వం పెట్టుబడులు తగ్గించడం, నిర్లక్ష్యం, విధాన పరమైన మార్పులు కారణంగా, ప్రజా రంగం వెనుకబడిపోయింది. చదువులో ప్రైవేటీకరణ వల్ల పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేసే కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు వెలిశాయి. విద్యను ఒక సేవ కాకుండా వ్యాపారంగా చూస్తున్న పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల మధ్యతరగతి, పేద విద్యార్థులు నాణ్యమైన విద్యను అందుకోవడంలో కష్టాలు పడుతున్నారు.

వైద్యంలోనూ ఇదే పరిస్థితి. ప్రభుత్వ ఆసుపత్రులు సరిపడా సిబ్బంది, పరికరాలు, నిధులు లేక నలిగిపోతుంటే, ప్రైవేటు ఆసుపత్రులు సూపర్ స్పెషాలిటీ పేరుతో భారీ బిల్లులు వసూలు చేస్తున్నాయి. బీమా పథకాలు కూడా ఎక్కువగా ఈ ప్రైవేట్ నెట్‌వర్క్‌లకే లాభం చేకూరుస్తున్నాయి.

ఇలా విద్యా రంగం, వైద్య రంగం రెండూ ధనవంతుల వ్యాపార కేంద్రములుగా మారుతున్నాయి. సామాన్య ప్రజలు అయితే రుణాల్లో కూరుకుపోవడం లేదా నాసిరకం సేవలకే పరిమితం కావడం జరుగుతోంది. నిజానికి ఇవి రాష్ట్ర బాధ్యతలు, ప్రజలకు హక్కుగా లభించాల్సిన మౌలిక సదుపాయాలు. కానీ ప్రైవేటు ఆధిపత్యం వల్ల సమాజంలో అసమానతలు మరింత పెరుగుతున్నాయి. 75 ఏళ్ళకన్నా ఎక్కువ కాలం గడిచినా, పేదల పరిస్థితుల్లో పెద్ద మార్పు రాలేదు. నిజానికి పేదలకు స్వాతంత్ర్యం అంటే కటిక దరిద్రం, నిరుద్యోగం, అనారోగ్యాలు, పోరాటమే మిగిలింది. సమాజంలో ధనిక వర్గాలు మరింత సంపన్నులవుతుంటే, పేదల జీవితం మాత్రం రుణబాధలు, వ్యాధులు, దినసరి కూలి కోసం పోరాటంతో గడుస్తోంది. ఆరోగ్య సదుపాయాలు ఉన్నాయనిపించినా, పేదలకు అవి అందడం లేదు. డబ్బు లేని కారణంగా ప్రైవేటు ఆసుపత్రులు చేరలేరు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అయితే నిర్లక్ష్యం, సిబ్బంది కొరత, మందుల లోపం వారి బాధలను రెట్టింపు చేస్తున్నాయి. అనారోగ్యం వస్తే కష్టపడి కూడబెట్టిన కొద్దిపాటి డబ్బు కూడా అయిపోతుంది. ఒకవేళ అప్పులు చేసి చికిత్స చేయించుకున్నా తిరిగి అదే అప్పులు వారి జీవితాలను మరింత కఠినం చేస్తాయి. ఇక దరిద్రం నుంచి బయటపడటానికి చదువు, ఉపాధి మార్గం కావాలి కానీ ఆ అవకాశాలు కూడా పేదలకు తక్కువే. పోషకాహారం లేకపోవడం వల్ల పిల్లలు బలహీనతతో బాధపడుతున్నారు. కూలి పనులు చేసే కుటుంబాలకు జీతం పెరగకపోవడంతో ఖర్చులు తట్టుకోలేకపోతున్నారు. అందువల్ల పేదలకు స్వాతంత్ర్యం అంటే “ఆహారం, ఆరోగ్యం, విద్య కోసం సాగించే అంతులేని పోరాటం”గా మిగిలింది. నిజమైన స్వాతంత్ర్యం పేదలకు రావాలంటే దరిద్రం, అనారోగ్యం, అసమానతలతో పోరాడే సమర్థవంతమైన విధానాలు కావాలి. ఎన్ని స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకున్నా, దేశంలోని పేద ప్రజల జీవితం బాగుపడకపోతే ఆ స్వాతంత్ర్యం అసంపూర్ణంగానే మిగిలిపోతుంది. పతాకావిష్కరణలు, ఊరేగింపులు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాయకుల ప్రసంగాలు ఇవన్నీ ఉన్నా, పేదల గుండెల్లోని బాధలు మాత్రం మారడం లేదు. ఎందుకంటే, పాలకులు ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ఒక మౌలికమైన విప్లవకర మార్పు వైపు అడుగు వేయలేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మహనీయులు కలగన్నదిఅందరికీ సమాన అవకాశాలు కలిగిన సమాజం, ఆకలి లేని భారతదేశం, నిరక్షరాస్యతకు ముగింపు, ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సంరక్షణ, ఉపాధి హక్కు. కానీ వాస్తవం ఏమిటి? ఈరోజు పేదలు బతకడానికి నానా తిప్పలు పడుతున్నారు. వ్యవసాయం ఆధారంగా జీవించే రైతుకి గిట్టుబాటు ధర రాదు. కూలీ చేసేవారికి సరైన వేతనం దొరకదు. చదువు కొని ఉద్యోగం కోసం తిరిగే నిరుద్యోగ యువకుడి ఆశలు తీరడం లేదు. భారత రాజ్యాంగం ఒక శక్తివంతమైన పత్రం. దాని ద్వారా సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సోదరభావం అన్న మూల సూత్రాలను ప్రతి పౌరుడికి అందించే భరోసా ఉంది. కానీ రాజ్యాంగంలోని ఈ హామీలను కొంతమేరకు మాత్రమే అమలు చేస్తున్నారు. దాంతో, కొద్దో గొప్పో పేదలకు కొన్ని రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయి. అయినప్పటికీ, రాజ్యాంగాన్ని మింగేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేంద్రంలో ఉన్న పాలకులు స్వతంత్ర సంస్థలను బలహీనపరుస్తూ, న్యాయవ్యవస్థను ఒత్తిడి చేయాలని చూసి, ప్రజాస్వామ్య స్వరాన్ని అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు మౌనంగా ఉండకూడదు. స్వాతంత్ర్యం మనకు కేవలం ఒక జాతీయ పండుగ మాత్రమే కాదుబీ అది నిరంతర పోరాటం. ప్రజలు పాలకులను ప్రశ్నించాలి. “ఎందుకు పేదల సమస్యలు పట్టించుకోవడం లేదు?”, “ఎందుకు అవినీతిని ఆపడం లేదు?”, “ఎందుకు విద్య, వైద్యం ప్రైవేట్ దోపిడీకి అప్పగిస్తున్నారు?”, “ఎందుకు ఉపాధి హక్కు, ఉద్యోగ భద్రత ఇవ్వడం లేదు?” అని నిలదీయాలి. దోపిడీకి ముగింపు కావాలి. అవినీతి అరికట్టాలి. విద్య వైద్యం ప్రభుత్వ ఆధీనంలోనే అందరికీ అందుబాటులో ఉండాలి. ఓటు వేసే ప్రతి మనిషికి ఉపాధి హామీ ఉండాలి. శ్రమకు తగ్గ వేతనం, కూలీలకు తగిన రేటు చట్టబద్ధంగా కలగాలి. రైతుకు పంటకు గిట్టుబాటు ధర చట్టం ద్వారా భరోసా ఇవ్వాలి. ఇది సాధ్యం కాదని పాలకులు చెబుతారు. కానీ వాస్తవం ఏమిటంటే, దేశంలో సంపద కొరత లేదు. దోపిడీ ఆగితే, అవినీతి ఆగితే, దేశ సంపద పేదల జీవితాల మీద ఖర్చు చేస్తేప్రజల బ్రతుకులు వెలుగుతాయి. అందుకు ప్రజలు నిర్భయంగా, ఏకతాటిపై నిలబడి పోరాడాలి. స్వాతంత్ర్యం అంటే కేవలం పరాధీన పాలన నుండి విముక్తి కాదు అది సమాజంలో ప్రతి ఒక్కరికీ గౌరవం, ఆర్థిక భద్రత, సమాన హక్కులు అందడం. ఇంతవరకు మనం చూసింది అధికార మార్పులు, పాలనా రూపాలు మారినా ప్రజల జీవితం మాత్రం బంధనాల్లోనే ఉందని. అందువల్ల ఈ స్వాతంత్ర్య దినోత్సవం మనకు ఒక గమనిక ఇవ్వాలి, సత్య స్వాతంత్ర్యం అంటే పేదల జీవితాల్లో వెలుగులు నింపే మార్పు. పాలకులు వంచనను ఆపి నిజమైన రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేస్తేనే ప్రజల జీవితం మారుతుంది. లేకపోతే, ప్రజలే ఉద్యమం ద్వారా పాలకులను నిలదీసి, దోపిడీ, అవినీతి రహిత సమాజాన్ని నిర్మించుకోవాలి. అదే స్వాతంత్ర్యానికి గౌరవం, అదే రాజ్యాంగానికి రక్షణ.



మన్నారం నాగరాజు

# మానవ సేవే మాధవ సేవ అని రోగులకు, అనాధలకు ఉచిత సేవ చేసిన గొప్ప మానవతావాది మధర్ థెరిస్సా

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:** మానవత్వానికి ప్రతీకగా నిలిచిన మదర్ థెరిసా గారి జయంతి సందర్భంగా ఆమెను స్మరించుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందని బీసీ సంక్షేమ





సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఆమె 115వ జయంతి సందర్భంగా ఆమె రోగులకు,అనాథలకు చేసిన సేవలను స్మరించుకున్నారు. మానవ సేవే మాధవ సేవ అన్న తత్వంతో జాతి, కుల, మత భేదం లేకుండా పేదలు, అనాధలు,రోగుల సేవలో తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు మదర్ థెరిసా. ముఖ్యంగా కలకత్తాలోని మురికివాడలోని ప్రజల దయనీయ పరిస్థితిని చూసి ఆమె చలించి పోయి ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామా చేసి మానవ సేవకు శ్రీకారం చుట్టారని లింగంగౌడ్ అన్నారు.

# గణనాదుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి..



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:** వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని.. ఐక్యతతో పాటు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలను జరుపుకోవాలని కోరతూ మాజీమంత్రి మోతుకుపల్లి నరసింహులు ప్రజలందరికి వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి విఘ్నాలు కలుగకుండా తెలంగాణ సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఏక దంతుడి దీవెనలతో ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లి విరిసేలా గణపతి నవరాత్రోత్సవాలు జరుపు కోవాలని అయన విజ్ఞప్తి చేశారు.

# ఇంతమంది మనవాళ్ళు ఉన్న ఇప్పించలేకపోతున్నారు ఎందుకు?

**- ఎం.వి.రమణ.**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:** కల్లుగీత వృత్తిలో ప్రమాదానికి గురైన వారికి ఇవ్వాల్సిన ఎక్సిగ్రేషియా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇవ్వడం లేదు. పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ప్రచార కార్యదర్శి మధుయాష్కీ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో, ప్రభుత్వ ప్రధాన పదవులలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి వృత్తిలో ప్రమాదానికి గురైన 710 మందికి ఇవ్వాల్సిన 12 కోట్ల 60 లక్షలు ఇప్పించలేకపోతున్నారు. అనేకసార్లు వారి దృష్టికి తీసుకుపోయాం. 2024 జూలై 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారే లస్కర్ గూడ సభలో ఈరోజే, ఇప్పుడే విడుదల చేస్తామని చెప్పారు. పైన తెలిపిన వాళ్లందరూ ఈ సభలో ఉన్నారు. అయినా ఫలితం లేకపోవడంతో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సరిగ్గా సంవత్సరం తర్వాత అదే రోజు 2025 జులై 14 వ తేదీన బాధితులే స్వయంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరాహార దీక్షలు చేశారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం. ఇప్పటికైనా చొరవ చేయండి. బాధితులకు మీరు ఇవ్వాల్సిన ఎక్సిగ్రేషియా అందించి ఆదుకోండి.

# పెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ 1నీ విజయ వంతం చేద్దాం

**- ఉద్యోగ జేఏసీ హైదరాబాద్ నగర శాఖ, హైదరాబాద్ జిల్లా**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:** తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (%ు+జుజీూజ%) రాష్ట్ర కార్యవర్గం ఆదేశాల మేరకు పెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ 1 ఒకటో తారీకు లలిత కళాతోరణం సభకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఉద్యోగ జేఏసీ హైదరాబాద్ నగర శాఖ చైర్మన్ కె.శ్రీకాంత్, కన్వీనర్ గండూరి వెంకట్ మరియు ఉద్యోగ జేఏసీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ వికవిక్రమ్, కన్వీనర్ ఎం.బి. కృష్ణ యాదవ్, టి జి ఓ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ మరియు టి జి ఓ హైద్రాబాద్ నగర శాఖ కార్యదర్శి నిరంజన్ రెడ్డి, టియన్జీవో సెంట్రల్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకటేశ్వర్లు, టియన్జీవో యూనియన్ హైద్రాబాద్ నగర శాఖ కార్యదర్శి పంతులు హరిక్రిష్ణ ఆధ్వర్యంలో డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ హైదరాబాద్ కార్యాలయంలో సిబ్బందితో గోడ పత్రికను ఆవిష్కరించారు. పెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ 1 ఒకటో తారీకు లలిత కళాతోరణం నందు జరుగు నిరసన సభకు నల్ల రంగు వస్త్రాలు ధరించి తమ హక్కుల సాధనకై ఐక్యతతో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో అమరేందర్, రాజు, వేణుమాధవ్, నరసింహ చారి, నందిని, కవిత, బెరిల్, నగేశ్ మొదలగు వారు పాల్గొన్నారు, ఇట్టి కార్యక్రమంలో టి.జి.వో హైద్రాబాద్ జిల్లా టిజిఓ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ క్రొత్త విద్యా సాగర్, డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ హైదరాబాద్, సిటీ యూనిట్ అధికారులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి

**తెలంగాణ సాంస్కృతిక సారధి కార్పొరేషన్ చైర్ పర్సన్ గుమ్మడి వెన్నెల గద్దర్**




**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 26:** మహిళలు స్వశక్తిపై ఆధారపడి ఆర్థిక స్వావలంభనతో ముందుకు సాగాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కార్పొరేషన్ చైర్పర్సన్ గుమ్మడి వెన్నెల గద్దర్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు పోరండ్ల శారద ప్రభాకర్ అధ్యక్షతన నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో జరిగిన మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. 3నెలల పాటు మహిళలకు నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా కుట్టు మిషన్లతో పాటు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ ను ప్రధానం చేశారు. మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో రాణించాలని ఆమె సూచించారు. మహిళల స్వయం ఉపాధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే వారి కుటుంబం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు విద్యావంతులుగా మారి సమాజంలో భాగస్వాములు కావాలని, వివిధ రంగాల్లో అభివృద్ధి చెందిన మహిళా ప్రముఖులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ పసలాది సబిత, అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, గ్రేటర్ అధ్యక్షురాలు పోరండ్ల శారధ, వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ బర్రెంకల మధుసూదన్, తెలంగాణ పద్మశాలి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గుంటక రూపా సదాశివ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కత్తుల సుదర్శన్, గడ్డం జగన్నాథం, కమర్థపు మురళి, వనం దుశ్యంతల, ఒగ్గు చంద్రకళ, పులిపాటి సుకన్య, నోముల రాంప్రకాష్, గుత్తికొండ రమేష్, బూరం వీణ శంకర్, కడవేరు అర్చన, పేరాలు సుజాత, ఆడేపు శాంతి, ఆర్షణపల్లి రాధ, బోట్ల గీత, కడవేరు అరుణ, పున్న వాణిశ్రీ, పుట్ట సంధ్యారాణి, చుక్కాల రజనీ ప్రియ, కాచర్ల రాజ్ కుమార్, మదూరు శశికళ, దువ్వాసి ఆశ్విన్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సర్వే & ల్యాండ్ రికార్డ్స్ కార్యవర్గం ఎన్నిక




**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:** తెలంగాణ సర్వే , ల్యాండ్ రికార్డ్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షా కార్యదర్శులుగా ఎ.ఇనేష్ మరియు బి. బుచిరెడ్డి ఎన్నిక. మంగళవారం రోజున అనగా 26-08-2025 రోజున తెలంగాణ సర్వే , ల్యాండ్ రికార్డ్స్ రాష్ట్ర స్థాయి ఎన్నికలు, రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు మరియు ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణ, గార్ల సమక్షంలో టి జి ఓ భవన్, నాంపల్లి లో నిర్వహించడం జరిగింది. ఎన్నికల అధికారిగా పి. శ్రీరామ్ రెడ్డి మరియు సహాయ ఎన్నికల అధికారిగా డా. రామారావు ఈ ఎన్నికలను నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొని ఏకగ్రీవంగా సంఘ సభ్యులను ఎన్నిక చేయడం జరిగింది.

ఈ ఎన్నికల్లో సర్వే , ల్యాండ్ రికార్డ్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షా కార్యదర్శులుగా ఇనేష్ మరియు బి. బుచ్చిరెడ్డి సహా అధ్యక్షులుగా డి శ్రీనివాసులు, కోశాధికారిగా మధుసూదన్, ఉపాధ్యక్షులుగా నాగేందర్, వై. శ్రీనివాస్ రెడ్డి, జి. సుజాత, సహకార్యదర్శిలుగా ఆర్. అశోక్, బి. శ్రీనివాసులు, చాంద్ పాషా, కార్యనిర్వాహక కార్యదర్శి: కె శ్రీనివాసులు, కార్యవర్గసభ్యులుగా ఆర్ సుదర్శన్ గార్లు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టిజిఓ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందించడం జరిగింది.

: ప్రభుత్వ అధికారులుగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పనిచేస్తూనే ప్రజలలో భాగమై మన హక్కుల కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. సత్యనారాయణ నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందిస్తూ అధికారులందరూ ఐకమత్యంతో కేంద్ర సంఘ ఆదేశాల ప్రకారం కార్యాచరణలో అందరూ పాల్గొనాలని తెలియజేశారు.

ఇట్టి కార్యక్రమంలో టిజిఓ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ శ్యామ్, ఉపాధ్యక్షులు : ఎస్.నరహరి రావు, లేడి రెప్రజెంటేటివ్ దీప రెడ్డి, హైదరాబాద్ టిజిఓ జిల్లా శాఖా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్, కిషన్, యం. శ్రీనివాసులు, గందురి వెంకట్, శిరీష పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

# ఫార్మా సిటీ భూదాన్ భూముల్లో అక్రమాలకు పాల్పడిన మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,

## అప్పటి ఆర్డీవో వెంకటాచారిలను వెంటనే అరెస్టు చేయాలి

**- ధార సత్యం అధ్యక్షులు తెలంగాణ జన సమితి రంగారెడ్డి జిల్లా**



**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 26:** ఫార్మా సిటీ భూదాన్ భూముల్లో అక్రమాలకు పాల్పడిన ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మరియు అప్పటి ఆర్డీవో వెంకటాచారిలను వారిని వెంటనే అరెస్టు చేయాలి. యాచారం మండలం, తాడిపర్తి గ్రామం సర్వేనెంబర్ 104 గల 250 ఎకరాల భూదాన్ కు చెందిన భూములను రికార్డులలో నమోదు అయి ఉన్నా కూడా మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రోత్బలంతో ఆర్డీవో వెంకటాచారి దొంగ పాస్ పుస్తకాలు మంజూరు చేసి వారికి అనుకూలంగా ఉన్నవారికి నష్టపరిహారం వచ్చే విధంగా సహకరించారు. అట్టి నష్టపరిహారం గ్రామ దళితులకు చెందవలసినదిగా గతం నుండి పోరాటం చేస్తున్న తెలంగాణ జన సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ధార సత్యం పై అక్రమ కేసులు కేసులు బనాయించినారు. ఈ విషయంపై స్పందించినందుకు సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము. అక్రమాలకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి అట్టి నష్టపరిహారాన్ని గ్రామస్తులైన నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. అక్రమంగా నష్టపారారం పొందిన వారి నుండి అట్టి డబ్బులు రికవరీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలం...

**- కార్పొరేటర్ మాధవరం రోజాదేవి...**



**కూకట్ పల్లి ఆగస్టు 26 వెలుతురు:** మట్టి వినాయక విగ్రహాల పంపిణీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు అన్నారు. మంగళవారం ఆమె ఓ ప్రకటనలో మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా పర్యావరణ హితమైన మట్టి విగ్రహాల పంపిణీకి గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని ప్రతి డివిజన్ కు కనీసం 1000నుండి 2000 వరకు మట్టి వినాయక విగ్రహాలు అందజేయడం ద్వారా ప్రజలలో పర్యావరణ అవగాహన పెంపొందించారని అన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సంప్రదాయాన్ని పూర్తిగా విస్మరించిందని స్వయానా ముఖ్యమంత్రి మున్సిపల్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం పరిపాలనా వైఫల్యం కారణంగా ఈసారి ప్రతి డివిజన్‌కు కేవలం 200 విగ్రహాలకే పరిమితం చేశారని ఇది ప్రజల ఆత్మీయ విశ్వాసాలను అవమాన పరచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలకు పెద్ద దెబ్బతీసిందని ప్రజలకు లభించాల్సిన సౌకర్యాలను కత్తిరించడం పర్యావరణహిత కార్యక్రమాలను అణగదొక్కడం ప్రస్తుత ప్రభుత్వ తీరును బహిర్గతం చేస్తోందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మాటలకే పరిమితమై ప్రజా ప్రయోజనాల పరిరక్షణలో పూర్తిగా విఫలమయ్యారని ప్రజా ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తున్న ఈ ప్రభుత్వ వైఖరిని ప్రజలు తప్పకుండా గమనిస్తున్నారని అన్నారు.

# శ్రీరంగం ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటుంది ..

**- శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం.**



**కూకట్ పల్లి ఆగస్ట్ 26 వెలుతురు:** కూకట్ పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్బి 2వ రోడ్, బాలాజీనగర్ డివిజన్ వివేకనగర్ లోని ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు మీనా కుమారి, సృజనల అభ్యర్థన మేరకు ఉపాధ్యాయులకు వేతనాన్ని ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగంని కోరగా వారు వెంటనే స్పందించి శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025 - 2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్ని ఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం జులై నెల వేతనాన్ని చెక్కుల రూపంలో ఉపాధ్యాయులకు వారి కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా.సత్యం శ్రీరంగం చేతులమీదుగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని కాపాడుదాం... భావితరాలకు మంచి భవిష్యత్ నిద్దాం...

**- శిరీష సత్తూర్.**

**కూకట్ పల్లి ఆగస్ట్ 26 వెలుతురు:** పర్యావరణాన్ని కాపాడి భావితరాలకు మంచి భవిష్యత్ నిద్దాంఅని శేర్లింగంపల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆల్విన్ కాలనీ డివిజన్ ఆల్విన్ కాలనీ 2వ ఫేస్, ధరణి నగర్ లో గల సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ప్రతిమలను ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శిరీష సత్తూర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మన పర్యావరణాన్ని కాపాడుకోవడం మనకు చాలా అవసరమని, కాలుష్య రహిత మట్టి వినాయకులను పూజిస్తూ మన పిల్లల భవిష్యత్తును కాపాడుకోవడం మన అందరి బాధ్యతని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శ్రీకాంత్ చారి, సాయి ప్రభాకర్, రమేష్, వివేక్, సమ్మారెడ్డి , లహరి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# అడివేములలో పర్యావరణ హితం కోసం రేఖా చారిటబుల్ ఫౌండేషన్ ముందడుగు



**అడివేముల వెలుతురు ఆగస్టు 26:**

అడివేముల గ్రామంలో రేఖా చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ హిత గణేశ నవరాత్రి వేడుకల భాగంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా , 5 అడుగుల ఎత్తు గల 15 మట్టి వినాయక విగ్రహాలను అడివేములతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు పంపిణీ చేశారు.

కార్యక్రమం ఉద్దేశ్యం:

ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కెమికల్ రంగులతో చేసిన విగ్రహాల వల్ల కలిగే నీటి కాలుష్యం నివారణ

పర్యావరణ రక్షణ, భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణం

ప్రజల్లో పర్యావరణ హిత వినాయకుల పూజా అలవాటు పెంపొందించడం

ఈ సందర్భంగా రేఖా చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ – "ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు అధికారికంగా మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే పూజించేలా సందేశం ఇస్తే, తెలంగాణ రాష్ట్రం పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రేఖ బోయలపల్లి రేఖ ఫౌండేషన్ డైరెక్టర్ మాజీ సర్పంచ్ మడ్డి పద్మ పలువురు ప్రాముఖ్యులు, స్థానిక ప్రజలు పాల్గొని మట్టి వినాయక విగ్రహాల పంపిణీలో భాగస్వాములు అయ్యారు.

# వరద కాల్వ నిర్మించాలి

**- సిపిఎం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వినతిపత్రం.**





**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 26**

పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు.కార్యదర్శి మునుకుంట్ల.లెనిన్. మాట్లాడుతూ సాకలి కుంట నుండి హాస్పటల్ వరకు వరద కాలువ నిర్మించాలని. నేతాజీ క్లబ్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని. అన్ని వార్డుల్లో చేతిపంపు బోర్లను పునరుద్ధరించాలని. పద్మశాలి కాలనీ లో మంచినీటి సమస్య పరిష్కరించాలని. మోకాళ్ళ సోమయ్య ఇంటి వద్ద మోరిని నిర్మించాలని. సిసి రోడ్లు డ్రైనేజీ సమస్య పరిష్కరించి పందుల బెడద లేకుండా. ప్రజలు రోగాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు భావనల పెల్లి బాలరాజు, గొరిగే సోములు, తరిగొప్పుల వెంకటరెడ్డి, పల్లె లింగస్వామి, సల్ల చిన్న రాజు, నకిరేకంటి సురేష్, యటవిష్ణు, దేవయ్య, నరేందర్, బావండ్ల పల్లి సత్యం, మునికుంట్ల రాణి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.

**- మట్టి విగ్రహాలను పంపిణి చేస్తున్న రామన్నపేట తహసిల్దార్ లాల్ బహుదూర్**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 26**

పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలని రామన్నపేట తహసిల్దార్ లాల్ బహుదూర్ కోరారు. యజ్ఞ పౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ లాల్ బహుదూర్ మట్టితో తయారు చేసిన 108 విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలని కోరారు. రసాయనాలతో చేసిన వినాయకుడి ప్రతిమల వల్ల పర్యావరణం కలుషితమవుతుందని పేర్కొన్నారు. జీవవైవిధ్యానికి నష్టం చేయని మట్టి విగ్రహాలను పూజించాలని సూచించారు. ప్రకృతి, పర్యావరణం కాపాడటంలో యజ్ఞ ఫౌండేషన్ వారు చేపట్టిన వినూత్న కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచి పర్యావరణం కాపాడటంలో తమవంతుగా కృషి చేస్తూ చక్కటి కార్యక్రమం చేపట్టినా వారందరినీ,అభినందించార. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ శైలజ, సీనియర్ సహాయకులు కె.గాలయ్య, రెవిన్యు సిబ్బంది సాయి, మాజీ ఎంపిటిసి పున్న వెంకటేష్, రేషన్ డీలర్ మండల అధ్యక్షుడు చిట్టిమల్ల కుమార్, నాయకులు ఎడ్ల రామచంద్రరెడ్డి, పాలెం వెంకటేష్, యాట మహేందర్ కుమార్, బడుగు హరినాద్, నల్ల ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల ప్రజా సమస్యలపై ఆగస్టు 30న జరిగే సిపిఎం ధర్నాను జయప్రదం చేయండి.

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 26**

మండల వ్యాప్త ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ఆగస్టు 30న జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రామన్నపేట మండల వ్యాప్తంగా అనేక ప్రజా సమస్యల పేరుకుపోయాయని అన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారిందని, అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారై ప్రమాదాలకు,కారణమవుతున్నాయని, ప్రధానమైన రూట్లలో బస్సు సౌకర్యం లేక విద్యార్థుల విద్యకు దూరమవుతున్నారని అన్నారు. పనుల జాతర సందర్భంగా ఉపాధిహామీ ద్వారా విడుదలైన నిధులను తక్షణం అవసరం ఉన్న ప్రధాన ప్రజా సమస్యలకు కేటాయించి పనులు పూర్తి చేయాలని, మండల వ్యాప్తంగా ఉన్న ప్రధాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, కందుల హనుమంతు, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ, గన్నెబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోమలు, నాగటి ఉపేందర్,వేముల సైదులు,ఎండీ రషీద్,బోడిగే రజిత, తొలుపునూరి శ్రీనివాస్,అవనగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట మండల స్థాయి బోధనోపకరణాల (TLM) మేళా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో భవ్యంగా నిర్వహించబడింది.



**సూర్యాపేట, వెలుతురు ఆగస్టు 26:**

సూర్యాపేట మండల స్థాయి బోధనోపకరణాల (TLM) మేళా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో భవ్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కన్వీనర్గా పిల్లలమర్రి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కస్తూరి శ్రీదేవి వ్యవహరించి మేళాను ప్రారంభించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సూర్యాపేట మండల విద్యాశాఖాధికారి శేషగాని శ్రీనివాస గౌడ్ ఉపాధ్యాయులు రూపొందించిన వివిధ ప్రదర్శనలను పరిశీలించారు. కో-కన్వీనర్లుగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దైద పాపయ్య, విష్ణు దాస్యం యతిపతిరావు, అలాగే కాంప్లెక్స్ హెచ్ఎంలు గోలి పద్మ, జెల్ల ప్రసాద్, జేగటి యాకయ్య పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా అంకతి వెంకన్న, బోళ్ల రాంసుధీర్ రెడ్డి, ఉదయభాస్కర్, ఉమ దాదాపు 200కు పైగా ప్రదర్శనలను పరిశీలించి ఉత్తమ ప్రదర్శనలుగా 10 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. ఎంపికైన ఈ 10 ఉత్తమ ప్రదర్శనలు ఆగస్టు 28న జరగనున్న జిల్లా స్థాయి టి.ఎల్.ఎమ్. మేళాలో ప్రదర్శించబడనున్నాయి. మండల స్థాయి విజేతలుగా ఎంపికైన ఉపాధ్యాయులు: శ్రీధర్ గౌడ్, కృష్ణవేణి, నీరజలత, స్వాతి, అప్సరున్నీసా బేగం, నాగేశ్వరరావు, ఆనంద్, మహేష్, రేఖాదేవి. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి స్ట్రాంగ్ టీచర్లుగా నరసింహారావు, మహేష్, కిషన్ ప్రసాద్, నరసింహస్వామి, రామస్వామి గారు, సీఆర్పిలు శ్రీధర్, రాజు, లింగయ్య, వీణ, సఫియా, అన్నపూర్ణ సమన్వయ కృషి చేశారు. మండలంలోని అన్ని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ మేళాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**



**మునుగోడు,ఆగస్ట్ 26 (వెలుతురు):**

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు గ్రామీణ ప్రాంత నిరుపేద ప్రజలే వైద్యం కోసం వస్తారని వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఓ పి,ఏఎంసీ, ఈ డి డి తదితర రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె సీజనల్ వ్యాధులు మలేరియా,టైఫాయిడ్, డెంగ్యూ తదితర వ్యాధుల రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలను పెంచాలని, తప్పనిసరిగా ఈ డి డి క్యాలెండర్ ప్రదర్శించాలని,ఏ ఎన్ సి చెకప్ లు రెగ్యులర్ గా నిర్వహించాలని,గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి,ఇంచార్జ్ తహసిల్దార్ నేలపట్ల నరేష్,ఎంపీడీవో జి.యుగంధర్ రెడ్డి,డాక్టర్ నర్మద తదితరులు ఉన్నారు.



## నల్లగొండ పిఆర్ఓ సంఘం అధ్యక్షులు ఏరుకొండ నాగరాజు కు చిరు సన్మానం చేసిన కోరుపోలు అశోక్



**మునుగోడు వెలుతురు ఆగస్టు 26:**
నల్గొండ పిఆర్ఓ సంఘం అధ్యక్షులుగా ఏర్కొండ నాగరాజును ఎన్నుకున్న సందర్భంగా చిరు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాలకూరి యాదయ్య విద్యుత్ ఉద్యోగుల సంఘము నాయకులు కోరుపోలు అశోక్ మరియు మండల మండల టిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు రావు శంకర్ పద్మారావు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- జహీరాబాద్ ఏమార్వో కు వినతిపత్రం సమర్పించిన మండల బీజేపీ
- మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు ఎంజి దుర్గయ్య...



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని రాయిపల్లి హుగ్గెల్లి అల్గోల్, దిడిగి, బుర్దిపాడు, బూచినెల్లి, షేకాపూర్, మల్చెల్మ అనేగుంట గ్రామాలలో ఉన్న రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని జహీరాబాద్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు ఎంజి దుర్గయ్య తెలిపారు. ఈ మేరకు వారు వివిధ గ్రామాల్లో గల సమస్యలపై స్థానిక ఎమ్మార్వో కి మండల బీజేపీ ముఖ్య నాయకులతో కలిసి మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్రామాలలో సమస్యలు అస్తవేసి కూర్చున్నాయని ఆరోపించారు.ముఖ్యంగా ఎన్నికలు నిర్వహించని కారణంగా అక్కడ పట్టించుకునే నాధుడు లేదని ప్రత్యేక అధికారులు కూడా సక్రమంగా సమస్యలు



పరిష్కరించడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ విశ్వనాథ్ యాదవ్, మండల్ ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నర్సిములు, నాయకులు సంగారెడ్డి అంజన్న, రాము,దసిహెచ్ కృష్ణ, రాజిరెడ్డి, వేణు, ఖడ్గే, సంతోష్, లక్ష్మరెడ్డి, రాజు,మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం

- చండూరు మండల, పట్టణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు
- అనంత చంద్రశేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చండూరు మున్సిపాలిటీ



**చండూరు వెలుతురు ఆగస్టు 26:**
మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం, వినాయకుడిని భక్తితో పూజిస్తే తలపెట్టిన ఏ కార్యంలో అయినా ఆటంకాలు, ఇబ్బందులు లేకుండా విజయం సాధిస్తారని నమ్మకం.దఆదిపూజ్యుడైన విఘ్నహర్తకి అభివందనం పార్వతీనందనుడైన గణపతికి ప్రియవందనం ముల్లోకాలను ఏలే మూషికా వాహనుడికి మనసే మందిరం విఘ్నాలను తొలగించే వినాయకుడికి అపూర్వ నీరాజనం ఓం విఘ్నేశ్వరాయ నమ: చండూరు మండల, పట్టణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు అనంత చంద్రశేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చండూరు మున్సిపాలిటీ.

# ప్రజా సమస్యలు గాలికి వదిలిన రాష్ట్ర ప్రభుత్వం

- యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమైన ప్రభుత్వం...
- రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు దారులకు లోన్స్ ఇవ్వాలి...
- స్థానిక ప్రజా,యువత సమస్యలపై డివైఎఫ్ఐ సర్వే...
- జిల్లా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అంగంటి వెంకటేష్...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**
రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తూ యువతి యువకుల సమస్యలను ఉపాధి సమస్య పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని సంగారెడ్డి జిల్లా డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్ ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధి అల్లీపూర్ లోని పలు కాలనీలో పర్యటించి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువత, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజలు నివాసం ఉండే కాలనీలు, బస్తీలలో అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని ఆరోపించారు. మురికి కాలువలు రోడ్ల సమస్య పరిష్కారం కావడం లేదని వర్షపు, మురికి నీరు నిలబడి పెద్ద ఎత్తున రోగాల బారిన పడాల్సి వస్తుందని, అయినా ప్రభుత్వం పట్టించుకోలేకపోవడం సరైన పద్ధతి కాదని అన్నారు. మరోవైపు యువతి యువకులు ఉపాధి ఉద్యోగాలు లేక అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు





చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాస దరఖాస్తులను పరిశీలించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒకరికి కూడా ఎందుకు లోన్లు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ లోన్లు ఇస్తే పెద్ద ఎత్తున యువతకు స్వయం ఉపాధి కల్పించుకుంటారని అన్నారు. అన్ని రకాల సమస్యలపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ జిల్లా కమిటీ సభ్యుడు శ్రీకాంత్ జహీరాబాద్ పట్టణం కార్యదర్శి జె శ్రీకాంత్ నాయకులు జోన నరేష్ తదితరులు ఉన్నారు.

## మెల్కోటి పార్క్ లో మట్టి వినాయకుడు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వరలక్ష్మీ రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**
ఈరోజు బుధవారం రోజున వినాయక చవితి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ వరలక్ష్మీ రామన్ గౌడ్ డివిజన్ లోని మెల్కోటి పార్క్ లో మట్టి వినాయకుడు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ వారు మట్టి వినాయకుడిని కూర్చోపెట్టి పూజించి దేవుని అలాగ ప్రకృతిని కూడా కాపాడిన వాళ్ళైతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, మహేష్, రాజేంద్రప్రసాద్, ప్రియరాజ్ జైస్వాల్, రమేష్, పూర్ణచందర్,అజర్, ముజ్జులాల, జైస్వాల్, సాయి, పురుషోత్తం, అభిషేక్ మరియు మల్కోటి పార్క్స్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రెవ జార్జ్.బి గార్డెన్ దొర వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం అల్లిపూర్ యం.ఆర్.హెచ్.ఎస్ గార్డెన్ నగర్ లో రెవ జార్జ్ బి గార్డెన్ దొర గారి 33వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం పాల్గొని రెవ జార్జ్ బి గార్డెన్ దొర విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సామెల్,రాజు, యస్ గోపాల్,వివిధ చర్చ్ ల పాస్టర్ లు క్రిస్టియన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రెవ్. జిబి గార్డెన్ దొర 33వ వర్ధంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**
దేశ స్వాతంత్రానికి పూర్వమే జహీరాబాద్ ప్రాంతంలోని పేద ప్రజలకు కూడు, గుడ్డ, విద్యను అందించి, అనేకులను ప్రయోజకులుగా చేసిన మహనీయుడు రెవ్. జిబి గార్డెన్ దొర అని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు కొనియాడారు. రెవ్. జిబి గార్డెన్ దొర 33వ వర్ధంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో అల్లిపూర్ లోని ఎం. ఆర్. హెచ్. ఎస్. గార్డెన్ నగర్ లోగల వారి విగ్రహానికి వారు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావుతో పాటు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, నాయకులు దీపక్, వినోద్, ప్రభాకర్, మోహన్, ప్రవీణ్ చింటు, సురేష్, ప్రశాంత్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## హైందవ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలి

- భండారు దుర్గరాజు యాదవ్ పిలుపు



**మెదక్ జిల్లా, ఆగస్టు, 26 వెలుతురు న్యూస్ :**
వినాయక నవరాత్రుల సందర్భంగా ఏదైనా సమస్య తలెత్తితే అందుకు పరిష్కరించేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటామని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కో ఆర్డినేషన్ సభ్యులు, బిజెపి ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భండారు దుర్గరాజు యాదవ్ పిలుపునిచ్చారు. మంటపాల ఏర్పాటుకు ఏ పోలీసుల అనుమతి అవసరం లేదని స్పష్టం చేశారు. గణేష్ మండపాల ముందు కచ్చితంగా కాషాయ ధ్వజం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రతి మండపంలో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ మరియు ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాలను ఏర్పాటు చేయడం ద్వారా భక్తులలో జాతీయం, సాంస్కృతిక గౌరవం పెంపొందుతుందని అన్నారు. అలాగే మండపాల వద్ద కేవలం భక్తి గీతాలతోనే సౌండ్ సిస్టమ్స్ వినిపించాలనీ, ఎలాంటి వేరే పాటలు ప్రసారం కాకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దుర్గరాజు యాదవ్ మాట్లాడుతూ, "నిబంధనల పేర ఎవరైనా అధికారులు వేధించినా, ఏవైనా సమస్యలు ఎదురైనా వెంటనే మా దృష్టికి తీసుకురావాలన్నారు. భక్తులకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మేము అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు. మరిన్ని వివరాల కోసం 9441651570, 9290640381 ఫోన్ నంబర్లకు కాల్ చేసి తెలుపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గణేష్ ఉత్సవ సమితి కో ఆర్డినేషాన్ సభ్యులు బండారు దుర్గరాజు యాదవ్, భజరంగ్ దళ జిల్లా నాయకులు తాటి విఠల్ లు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 4న జహీరాబాద్ లో గణేష్ నిమజ్జనం ఉత్సవం

సార్వజని గణేష్ ఉత్సవ కమిటీ నిర్ణయం....



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 26:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలో గణేష్ నిమజ్జన ఉత్సవ కార్యక్రమం తొమ్మిది రోజులు అనగా సెప్టెంబర్ 4న గురువారం రోజున నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని సార్వజనిక్ కమిటీ అధ్యక్షులు సంగప్ప ముదిరాజ్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలిపారు. దీనిలోభాగంగా సెప్టెంబర్ 4న జరిగే నిమజ్జన కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా స్థానిక మున్సిపల్ కమిషనర్, డీఎస్పీ, మండల రెవిన్యూ అధికారులతో సార్వజనిక కమిటీ సభ్యులు స్వయంగా కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సార్వజనిక కమిటీ ప్రధాన కార్యదర్శి రంగా అరుణ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకల్ సుభాష్, సార్వజనిక కమిటీ సలహాదారులు గొల్ల భాస్కర్, మహేందర్ గోడ్కె, శ్రీకాంత్ రెడ్డి, రాజశేఖర్, విజయందర్ రెడ్డి, రమేష్ బాబు, శ్రీనివాస్ గౌడ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చాలి

- మనోహరాబాద్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్

**మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ ఆగస్టు 26:**
తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించిందని ఆరు గ్యారెంటీలని కార్యకర్తలకు పెద్దపీట వేస్తున్నారని నొక్కి వక్కాణించారు. అసలు ఈ ప్రభుత్వ పథకాలు ప్రభుత్వంలో ఉన్న నేతల అనుచరులక లేక పేద బడుగు వర్గాలకా అనే సందేహం కలుగుతుందని అనుమానాస్పదం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా 130వ రాజ్యాంగ సవరణకు



ప్రజలను నమ్మించి మోసం చేశారని అందులో అమలు చేసిన గ్యారెంటీలు ఏమిటని మెదక్ జిల్లా మనోహరాబాద్ భాజపా మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు తాజా మాజీ కలకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ మరియు భాజపా నేతలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా పాటించాలని లేనియెడల ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని అలాగే ఆరు గారెంటీలలో భాగంగా మహిళలకు 2500 రూపాయలు అలాగే ఆసరా పింఛన్లను రెట్టింపు చేస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని అలాగే ఇందిరమ్మ ఇండ్లలో కాంగ్రెస్ రాష్ట్రపతి నుండి అనుమతి పొందడంతో ప్రతిపక్ష రాజకీయ నాజీ నాయకులు భాజపా ప్రభుత్వంపై మరియు భాజపా నేతలపై పరోక్ష వ్యాఖ్యలు చేయడం అనుచితం కాదని అలాగే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయదుంది మోగించడానికి సంసిద్ధంగా ఉన్నామని కార్యకర్తలలో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కమ్మరి నరేందర్ చారి మండల ఉపాధ్యక్షులు సాధు సత్యనారాయణ చాకలి మల్లేష్ రాజేష్ గౌడ్ కిరణ్ కుమార్ అలాగే జిల్లా నాయకులు కుంట మహేష్ హరిబాబు గౌడ్ బూత్ అధ్యక్షులు సందా ప్రవీణ్ యాదవ్ చల్లా నరేందర్ రచ్చ శ్రీకాంత్ అలాగే కాలకల్ గ్రామ భాజపా అధ్యక్షులు కొత్తూరు మల్లేష్ ఎర్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 26 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి కోరిక మేరకు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వాసవి మా ఇల్లు సంస్థ అధ్యక్షులు తోపాజి అనంత కిషన్ గుప్తా ప్రధాన కార్యదర్శి పుల్లూరు ప్రకాష్ ల సౌజన్యంతో మంగళవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది నారాయణఖేడ్లో కూడా వాసవి మా ఇల్లు సంస్థ వారు మట్టి వినాయకులను అందించడం అభినందించదగ్గ విషయమని, సబ్ కలెక్టర్ ఉమా హారతి అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హసీనా బేగం, డిప్యూటీ తాసిల్దార్ రాజు, సంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు మునిగాల మాణిక్ ప్రభు గుప్తా, ఆర్ఐ మాధవరెడ్డి, రెవెన్యూ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# తల దించుకుని చదవండి.... భవిష్యత్తులో తలెత్తుకునేలా బతుకతారు..



- ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఎంచుకుని కష్టపడండి
- ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు పేదరికంతో పడుతున్న ఇబ్బందులు నాకు తెలుసు
- నేనూ పేద కుటుంబం నుండే వచ్చానని చెప్పిన బండి సంజయ్
- తిండికి కూడా ఇబ్బంది పడ్డ రోజులున్నాయి
- పేదరిక నిర్మూలన కోసం మోదీ ప్రభుత్వం కృషి చేస్తోంది
- పేద విద్యార్థులు స్కూలు కు వెళ్లడానికి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే సైకిళ్లను పంపిణీ చేస్తున్నా
- వేములవాడలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

**వేములవాడ వెలుతురు ఆగస్టు 26:** పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగినంత కాలం ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ లో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. ఓట్ల కోసం, పేరు కోసం సైకిల్ ఇవ్వడం లేదని, విద్యార్థుల రెగ్యులర్ గా స్కూల్ కు వెళ్లి బాగా చదువుకుని భవిష్యత్తులో బాగుపడాలనే ఉద్దేశంతోనే విద్యార్థులందరికీ సైకిళ్లను ఇస్తున్నానని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు పేదరికంతో పడే ఇబ్బందులకు తనకు తెలుసునని అన్నారు. తాను కూడా పేద కుటుంబం నుండే వచ్చానని, ఆ బాధలు అనుభవించానని అన్నారు. వేములవాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'మోదీ గిఫ్ట్' పేరుతో నిర్వహించిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి తోపాటు అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ, డీఈవో తోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, మాజీ అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.... పార్లమెంట్ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గ ప్రజలు నాకు అత్యధిక మెజారిటీ ఇచ్చారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆశీస్సులతో మీకు సేవ చేసే అవకాశం దక్కింది. రాజరాజేశ్వర స్వామి నైవేద్యంగా భావిస్తూ సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. ఎందుకంటే కరీంనగర్ ప్రజలు నన్ను ఎంపీగా గెలిపించాక బీజేపీ నాయకత్వం నాకు రాష్ట్ర అధ్యక్షుడిని చేసింది. ప్రజాసంగ్రామ యాత్రతో 150 రోజులపాటు 1600 కిలోమీటర్లపైగా పాదయాత్ర చేసిన. యాత్రలో రైతులు, విద్యార్థులు, యువత, ఉద్యోగస్తుల, మహిళల కష్టాలు కళ్లారా చూసిన. బీజేపీ అధికారంలోకి ఆ కష్టాలను తొలగించాలని భావించినం. పాదయాత్ర చేస్తున్న సమయంలో నిర్మల్ నియోజకవర్గంలోని ఓ ఊరికి వెళ్లి కూలీలను కలిసిన. ఆ పక్కనే ఉన్న గుడిసెను చూసిన. అది కూలిపోయే గుడిసె. ఆ ఇంట్లో ముసలమ్మ, ఓ మానసిక వికలాంగుడైన బాలుడు ఉన్నాడు. స్కూల్ కు వెళ్లడం లేదని అతనిని పిచ్చోడిగా ముద్ర వేశారు. కానీ ఆ బాబును చూస్తే చాలా యాక్టివ్ గా కన్పించిండు. అతనిని పిలిచి నువ్వు స్కూల్ కు పోవాలంటే ఏం చేయాలి? నీ ఫ్రెండ్స్ ఎవరు? అని అడిగిన. అప్పుడు సార్... నా ఫ్రెండ్స్ అందరి దగ్గర సైకిళ్లున్నాయి. నేను సైకిల్ తొక్కాలని వెళితే దగ్గరకు రానీయడం లేదు. అందుకే నాకు స్కూల్ కు వెళ్లాలన్పించడం లేదు. అని అంటే సైకిల్ ఇప్పిస్తే స్కూల్ కు వెళతావా? అని అడిగితే ఎగిరి గంతేసి వెళతానని చెప్పారు. నేను వెంటనే సైకిల్ షాపుకు తీసుకుని సైకిల్ ఇప్పించా. అప్పటి నుండి ఆ అబ్బాయి రెగ్యులర్ గా స్కూల్ కు వెళు తున్నాడు. నా పాదయాత్రలో వేలాది మంది పిల్లలకు చెప్పులు కూడా లేకుండా ఎండలో తిరిగిన ద్రుశ్యాలు కన్పించినయ్. కొన్ని వేల మందికి చెప్పులు కొనించిన. ఇయాళ నేను ఎంపీగా గెలిచానంటే 50 శాతం పిల్లలే కారణం. వాళ్లే నాకు ఓట్లేయించి గెలిపించారు. ప్రజాసంగ్రామ యాత్రలో చాలా మంది పిల్లలకు చెప్పులు లేకుండా ఎండలో నడిచి వెళ్లడం చూసిన. దాదాపు 10 వేల మందికి చెప్పులు కొనిచ్చిన. పేదరికం ఎంత దారుణంగా ఉందో నాకు తెలుసు. కళ్లారా చూసిన. ఆ బాధలు అనుభవించిన. నేను కూడా పేద కుటుంబం నుండే వచ్చిన. శిశు మందిర్ స్కూలులో చదువుకున్నా. మా నాన్న టీచర్. కష్టపడి మమ్ముల్ని చదివించారు. ఇయాళ మిమ్ముల్ని చూసుకోవడానికి నరేంద్రమోదీ ఉన్నారు. కానీ ఆనాడు మమ్ముల్ని ఎవరూ పట్టించుకోలేదు. నాకు తెలుసు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు స్కూల్ కు వెళ్లాలంటే ఇంటి నుండి చాలా దూరం నడిచి వెళ్తున్నారని. ఆటోలు, బస్సుల్లో వెళదామంటే పైసలుండవు. సొంతంగా బండి కొనే స్థోమత ఉండదు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ పిల్లలకు స్పెషల్ క్లాస్ లు ఉంటాయి. దీంతో చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని ద్రుష్టిలో ఉంచుకుని ఈ సైకిళ్ల పంపిణీని చేపట్టినం. ఈ సైకిళ్ల పంపిణీ కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, చొప్పదండి, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో పూర్తయింది. మంగళవారం రోజున వేములవాడ, మానకొండూరు నియోజకవర్గాల్లో పంపిణీని ప్రారంభిస్తున్నం. సైకిళ్ల పంపిణీపై దేశవ్యాప్తంగా సానుకూల చర్చ జరుగుతోంది. సైకిళ్లు అందుకున్న విద్యార్థులు చాలా సంతోషంగా ఉన్నారు. సమయానికి క్లాసులకు హాజరవుతున్నారు. డ్రాపవుట్స్ తగ్గుతోంది. విద్యార్థులంతా ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఎంచుకోవాలి. దాని కోసం కష్టపడాలి.



నేను కష్టపడి లక్ష్యాన్ని ఎంచుకున్నాను కాబట్టే 30 ఏళ్లుగా ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నా. రెండు సార్లు ఎంపీగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన. ఇప్పుడు కేంద్రమంత్రిగా సేవలందిస్తున్నా. మీరంతా కష్టపడండి. తల్లిదండ్రులు మీకోసం పడుతున్న కష్టాలను గుర్తుంచుకోండి. తలదించుకుని చదవండి. తల ఎత్తుకునేలా ఉన్నత స్థానానికి చేరుకోండి. పట్టుదల, క్రమశిక్షణ, లక్ష్యం ఉంటేనే సక్సెస్ అవుతారనే విషయాన్ని గుర్తుంచుకోండి. దీనికి బాబాసాహెబ్ అంబేద్కరే పెద్ద ఉదాహరణ. తినడానికి తిండిలేక పేదరికంలో ఉంటూ అంటరానివాడి అని హేళన చేసినా పట్టించుకోలే. అన్నీ దిగమింగుకుంటూ ఉన్నత చదువులు చదివి గొప్ప రాజ్యాంగాన్ని అందించి ఈ దేశ తలరాతనే మార్చేశారు. నరేంద్రమోదీ కూడా అంతే. పేదరికం నుండి వచ్చి చాయ్ అమ్ముకుంటూ ఎదిగిన నాయకుడు. ఈరోజు ప్రధాని అయ్యాక భారత్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు క్రుషి చేస్తున్నారు. విద్యపట్ల మోదీ ప్రభుత్వానికి ఎంతో చిత్తశుద్ధి ఉంది. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728 కోట్లు మాత్రమే కేటాయిస్తే... ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650 కోట్ల రూపాయలు కేటాయించింది. మోదీ 11 ఏళ్ల పాలనలో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8 లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశారు. మోదీ ప్రభుత్వం వచ్చాక విద్యా రంగంలో వచ్చిన మార్పులను ఒక్కసారి గమనించండి. భేటీ బచావో భేటీ పడావో, సమగ్ర శిక్షా అభియాన్ సహా కేంద్రం విద్య కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను, నవోదయ, ఏకలవ్య, సైనిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నారు. నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నంత కాలం ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ లో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తా. ఓట్ల కోసం, పేరు కోసం సైకిల్ ఇవ్వడం లేదు. విద్యార్థుల రెగ్యులర్ గా స్కూల్ కు వెళ్లి బాగా చదువుకుని భవిష్యత్తులో బాగుపడాలనే ఉద్దేశంతోనే సైకిళ్లను ఇస్తున్నా. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్ కేజీ నుండి 6వ తరగతి వరకు 'మోదీ కిట్స్' ను పంపిణీ చేస్తాం. ఒక స్కూల్ బ్యాగ్ తోపాటు వాటర్ బాటిల్, పెన్ను, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు, రబ్బర్ ను 'మోదీ కిట్స్' పేరుతో అందిస్తా. తప్పనిసరిగా వినియోగించుకుని బాగా చదువుకుని రాణించాలని విద్యార్థులను కోరుతున్నా.

# సంజయన్నా మీ రుణం మరువలేం



- సైకిల్ గిఫ్ట్ తో ఉబ్బితబ్బిబ్బైన విద్యార్థులు
- భావోద్వేగంతో ఆనందభాష్పాలు రాల్చిన బూస అర్చన
- నేను ఎంపీగా గెలవడానికి పిల్లలే కారణమని చెప్పిన బండి సంజయ్
- ఓట్లేసింది పెద్దలే అయినా... ఓటేయించింది మాత్రం పిల్లలే
- సైకిళ్ల పంపిణీతో టెన్త్ లో డ్రాపవుట్స్ రేట్ తగ్గుతోంది
- త్వరలోనే 9వ తరగతి విద్యార్థులకూ సైకిళ్లను అందించాలని యోచిస్తున్నా
- మానకొండూరులో టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**మానకొండూరు వెలుతురు ఆగస్టు 26:** "సంజయన్నా... మాది నిరుపేద కుటుంబం. తండ్రి తాగుడకు బానిసైండు. అమ్మ కూలీ పనిచేస్తుంది. తినడానికే ఇబ్బంది పడుతున్నాం. అట్లాంటి మాకు ఇంత పెద్ద సైకిల్ గిఫ్ట్ ఇచ్చారు. ఏమిచ్చి మీ రుణం తీర్చుకోవాలి?" అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎదుట మానకొండూరు నియోజకవర్గంలోని తాడికల్ గ్రామానికి చెందిన టెన్త్ క్లాస్ విద్యార్థిని బూస అర్చన ఆనంద భాష్పాలు రాలుస్తూ చెప్పిన మాటలివి... మంగళవారం రోజున మానకొండూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'మోదీ గిఫ్ట్' పేరుతో నిర్వహించిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా "మోదీ గిఫ్ట్" పేరుతో బండి సంజయ్ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్చన సంతోషంతో తీవ్ర భావోద్వేగానికి గురై పై విధంగా స్పందించారు. అర్చన ఒక్కతే కాదు... టెన్త్ క్లాస్ చదువుతూ సైకిళ్లు అందుకున్న విద్యార్థుల ఆనందానికి హద్దుల్లేకుండా పోయాయి. సైకిళ్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా మానకొండూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి తోపాటు జిల్లా అదనపు డీఈవో, ఏసీపీ, ఎమ్మార్వో, ఎంపీడీవో తోపాటు బీజేపీ జిల్లా కరీంనగర్, పెద్దపల్లి అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, సంజీవరెడ్డి, కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ "నాకు ఓట్లేసింది ఓటర్లే కానీ నాకు ఓటేయించింది మాత్రం పిల్లలే. ఓటేయించిన మీ కోసం ఏదైనా చేయాలనే ఉద్దేశంతోనే సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. ప్రజా సంగ్రామ యాత్ర సందర్భంగా నిర్మల్ లోని ఓ ఊరిలో ఒక పిల్లవాడు సైకిల్ లేక స్కూల్ వెళ్లకుండా ఇంట్లోనే ఉంటే అతనిని పిచ్చివాడిగా ముద్రవేశారు. ఆ పిల్లవాడిని కదిలిస్తే సైకిల్ పై ఉన్న ఆకాంక్ష తెలిసింది. అట్లాగే పాదయాత్రలో పిల్లలు బడికి వెళ్లకుండా కాళ్లకు చెప్పుల్లేకుండా తిరుగుతూ పడ్డ బాధలను కళ్లారా చూసిన. పేద విద్యార్థుల కష్టాలులు తీర్చేందుకు శక్తివంతన లేకుండా క్రుషి చేస్తా. అందులో భాగంగానే టెన్త్ క్లాస్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. డ్రాపవుట్స్ తో స్కూళ్లలో డ్రాపవుట్స్ తగ్గిపోతోంది. త్వరలోనే 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేయాలని యోచిస్తున్నా. "అని తెలిపారు.

### సైకిల్ పంపిణీ ఆలోచన ఎందుకొచ్చిందంటే...

"ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో పాదయాత్ర చేస్తున్న సమయంలో నిర్మల్ నియోజకవర్గంలోని ఓ ఊరికి వెళ్లి కూలీలను కలిసిన. ఆ పక్కనే ఉన్న గుడిసెను చూసిన. అది కూలిపోయే గుడిసె. ఆ ఇంట్లో ముసలమ్మ, ఓ మానసిక వికలాంగుడైన బాలుడు ఉన్నాడు. స్కూల్ కు వెళ్లడం లేదని అతనిని పిచ్చోడిగా ముద్ర వేశారు. కానీ ఆ బాబును చూస్తే చాలా యాక్టివ్ గా కన్పించిండు. అతనిని పిలిచి నువ్వు స్కూల్ కు పోవాలంటే ఏం చేయాలి? నీ ఫ్రెండ్స్ ఎవరు? అని అడిగిన. అప్పుడు సార్... నా ఫ్రెండ్స్ అందరి దగ్గర సైకిళ్లున్నాయి. నేను సైకిల్ తొక్కాలని వెళితే దగ్గరకు రానీయడం లేదు. అందుకే నాకు స్కూల్ కు వెళ్లాలన్పించడం లేదు. అని అంటే సైకిల్ ఇప్పిస్తే స్కూల్ కు వెళతావా? అని అడిగితే ఎగిరి గంతేసి వెళతానని చెప్పారు. నేను వెంటనే సైకిల్ షాపుకు తీసుకుని సైకిల్ ఇప్పించా. అప్పటి నుండి ఆ అబ్బాయి రెగ్యులర్ గా స్కూల్ కు వెళుతున్నాడు. ఆ పిల్లవాడి ఆనందం చూశాక సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచన వచ్చింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచనతో అది కార్యరూపం దాల్చింది" అని బండి సంజయ్ తెలిపారు.



### నేను పేద కుటుంబం నుండే వచ్చిన...విద్యార్థుల కష్టాలు తెలుసు

"ప్రజాసంగ్రామ యాత్రలో చాలా మంది పిల్లలకు చెప్పులు లేకుండా ఎండలో నడిచి వెళ్లడం చూసిన. దాదాపు 10 వేల మందికి చెప్పులు కొనిచ్చిన. పేదరికం ఎంత దారుణంగా ఉందో నాకు తెలుసు. కళ్లారా చూసిన. ఆ బాధలు అనుభవించిన. నేను కూడా పేద కుటుంబం నుండే వచ్చిన. శిశు మందిర్ స్కూలులో చదువుకున్నా. మా నాన్న టీచర్. కష్టపడి మమ్ముల్ని చదివించారు. ఇయాళ మిమ్ముల్ని చూసుకోవడానికి నరేంద్రమోదీ ఉన్నారు. కానీ ఆనాడు మమ్ముల్ని ఎవరూ పట్టించుకోలేదు. నాకు తెలుసు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు స్కూల్ కు వెళ్లాలంటే ఇంటి నుండి చాలా దూరం నడిచి వెళ్తున్నారని. ఆటోలు, బస్సుల్లో వెళదామంటే పైసలుండవు. సొంతంగా బండి కొనే స్థోమత ఉండదు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ పిల్లలకు స్పెషల్ క్లాస్ లు ఉంటాయి. దీంతో చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని ద్రుష్టిలో ఉంచుకుని ఈ సైకిళ్ల పంపిణీని చేపట్టినం. ఈ సైకిళ్ల పంపిణీ కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, చొప్పదండి, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో పూర్తయింది. మంగళవారం రోజున వేములవాడ, మానకొండూరు నియోజకవర్గాల్లో పంపిణీని ప్రారంభిస్తున్నం. సైకిళ్ల పంపిణీపై దేశవ్యాప్తంగా సానుకూల చర్చ జరుగుతోంది. సైకిళ్లు అందుకున్న విద్యార్థులు చాలా సంతోషంగా ఉన్నారు. సమయానికి క్లాసులకు హాజరవుతున్నారు. డ్రాపవుట్స్ తగ్గుతోంది."అని పేర్కొన్నారు.

### విద్యారంగ అభివృద్ధికి మోదీ ప్రత్యేక క్రుషి

"విద్యపట్ల మోదీ ప్రభుత్వానికి ఎంతో చిత్తశుద్ధి ఉంది. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728 కోట్లు మాత్రమే కేటాయిస్తే... ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650 కోట్ల రూపాయలు కేటాయించింది. మోదీ 11 ఏళ్ల పాలనలో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8 లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశారు. మోదీ ప్రభుత్వం వచ్చాక విద్యా రంగంలో వచ్చిన మార్పులను ఒక్కసారి గమనించండి. భేటీ బచావో భేటీ పడావో, సమగ్ర శిక్షా అభియాన్ సహా కేంద్రం విద్య కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను, నవోదయ, ఏకలవ్య, సైనిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నారు."అని తెలిపారు.

### లక్ష్యాన్ని ఎంచుకోండి... తల దించుకుని చదవండి

"విద్యార్థులంతా ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని

ఎంచుకోవాలి. దాని కోసం కష్టపడాలి. నేను కష్టపడి లక్ష్యాన్ని ఎంచుకున్నాను కాబట్టే 30 ఏళ్లుగా ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నా. రెండు సార్లు ఎంపీగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన. ఇప్పుడు కేంద్రమంత్రిగా సేవలందిస్తున్నా. మీరంతా కష్టపడండి. తల్లిదండ్రులు మీకోసం పడుతున్న కష్టాలను గుర్తుంచుకోండి. తలదించుకుని చదవండి. తల ఎత్తుకునేలా ఉన్నత స్థానానికి చేరుకోండి. పట్టుదల, క్రమశిక్షణ, లక్ష్యం ఉంటేనే సక్సెస్ అవుతారనే విషయాన్ని గుర్తుంచుకోండి. దీనికి బాబాసాహెబ్ అంబేద్కరే పెద్ద ఉదాహరణ"అని చెప్పారు.

### ఎంపీగా ఉన్నంత కాలం సైకిళ్లను పంపిణీ చేస్తా

"నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నంత కాలం ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ లో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తా. ఓట్ల కోసం, పేరు కోసం సైకిల్ ఇవ్వడం లేదు. విద్యార్థుల రెగ్యులర్ గా స్కూల్ కు వెళ్లి బాగా చదువుకుని భవిష్యత్తులో బాగుపడాలనే ఉద్దేశంతోనే సైకిళ్లను ఇస్తున్నా. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్ కేజీ నుండి 6వ తరగతి వరకు 'మోదీ కిట్స్' ను పంపిణీ చేస్తాం. ఒక స్కూల్ బ్యాగ్ తోపాటు వాటర్ బాటిల్, పెన్ను, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు, రబ్బర్ ను 'మోదీ కిట్స్' పేరుతో అందిస్తా. తప్పనిసరిగా వినియోగించుకుని బాగా చదువుకుని రాణించాలని విద్యార్థులను కోరుతున్నా."అని తెలిపారు.

### ఈనాడు విలేకరి ఓదెలు కుటుంబాన్ని పరామర్శించిన బండి సంజయ్

సైకిళ్ల పంపిణీ కార్యక్రమం అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మానకొండూరు ఈనాడు విలేకరి ఓదెలు నివాసానికి వెళ్లారు. ఇటీవల ఓదెలు తండ్రి కొండయ్య అనారోగ్యంతో మరణించారు. ఈ నేపథ్యంలో ఓదెలు కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## ఎస్జీఎఫ్ గేమ్స్ లో సత్తా చాటిన బీసీ వెల్ఫేర్





**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 26 :** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని శంకరంపేటలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి ఎస్జీఎఫ్ గేమ్స్ లో అండర్ 14 అండర్ 17 వాలీబాల్, కోకో, కబడ్డీ కాంపిటీషన్లో లో మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ చిల్డ్రన్ అన్ని విభాగాల్లో మొదటి బహుమతి సాధించి సత్తా చాటారు.ఇట్టి పోటీలలో 16 స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు వివిధ ఆటల పోటీల్లో రాణించడంలో గురుకులాలు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. గేమ్స్ ఆడటం వల్ల స్టూడెంట్స్ కి ఫిజికల్ ఫిట్నెస్ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిఈఓ, ఎంఈఓ వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాల ప్రిన్సిపల్స్, టీచర్లు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## వినాయకుని ఆశీస్సులతో దేశంలో ప్రజా ప్రభుత్వం విజయవంతం అవ్వాలి

**- ప్రజలకు వినాయక వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు కె. ప్రసాద్ రెడ్డి...**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 26:** వినాయకుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల వారు సుఖ సంతోషలతో ఉండాలని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం విజయవంతం అవ్వాలని, 2029 లో దేశంలో కూడా ప్రజల హక్కులను కాపాడే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి విచ్చేసి విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలకు జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె ప్రసాద్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పడి పంటలతో కళకళాలడాలని, వ్యాపారస్తులు, స్థిరాస్తి, చరాస్తి వ్యాపారస్తులు ఎలాంటి ఆటంకాలు లేకుండా లాభాలు ఆర్జించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## వినాయక విగ్రహ ప్రతిమలను పంపిణీ చేసిన సొల్లు అజయ్ వర్మ...



**మానకొండూరు వెలుతురు ఆగస్టు 26:** మానకొండూరు మండల కేంద్రంలో మంగళవారం రోజున వినాయక ప్రతిమలను బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను హిందూ బంధువులు అందరూ మరింత ఘనంగా నిర్వహించుకోవాలనే ఉద్దేశంతో, పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.హిందూ ప్రజల ప్రధమ ఆరాధ్య దైవమైన శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి వేడుకల ఉత్సవాలు కన్నుల పండుగ గా నిర్వహించుకోవాలని ఆకాంక్షిస్తూ హిందువులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా నాయకురాలు గాజుల స్వప్న



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 26:** మంగళవారం రోజున వేములవాడ, మానకొండూర్ నియోజకవర్గాలలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గారి చేతుల మీదుగా 10వ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో



ఎం.ఎల్.సి చిన్నమైల్ అంజి రెడ్డి, కలెక్టర్, విద్యాశాఖ అధికారులు, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ మానకొండూర్ నియోజకవర్గం లో "నరేంద్ర మోడీ కానుకగా" 10వ తరగతి విద్యార్థులకు సైకిళ్లు అందించినందుకు మానకొండూర్ నియోజకవర్గం తరఫున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు.. తెలిపిన బిజెపి జిల్లా నాయకురాలు గాజుల స్వప్న..



## బెల్లంపల్లి వాసస్తుడికి సేవ రత్న అవార్డు

**- రవీంద్రభారతిలో సేవారత్నం అవార్డు అందుకున్న కొండబాబు**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 26**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వాస్తవ్యుడు కొండబాబు సంఘాసేవను గుర్తించి సోమవారం రోజున రవీంద్రభారతి లో మథర్ ఫౌండేషన్ ద్వారా "సేవారత్న-2025" పురస్కారాన్ని ప్రధానం చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ సేవా రత్న అవార్డు అందుకోవడం బెల్లంపల్లి వాసతుడిగా గర్వంగా ఉందని, ప్రజల మన్ననలే ఆశీర్వాదంగా అవార్డు దక్కించుకోవడం అదృష్టం అన్నారు. కొండబాబు కు సేవా రత్న 2025 అవార్డు అందుకోవడం బెల్లంపల్లి ప్రజల తరపున శు భాకాంక్షలు అందజేసిన సీనియర్ అద్వకేట్ గోపికృష్ణ అభినందనలు తెలిపారు.




# ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 26**

ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం పై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పట్టణంలో అమృత్ 2.0లో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ఇంటింటికి శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని, అమృత్ 2.0 ద్వారా అన్ని నివాసాలకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ తో కలిసి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. విద్య రంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో పాడైన ఆర్.ఓ.



ప్లాంట్ స్థానంలో క్రొత్తది ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇంటర్మీడియట్ ఎం.పి.సి. విద్యార్థులకు, 10వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు బోధించారు. విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశానుసారం ముఖ గుర్తింపు ద్వారా పింఛన్ల పంపిణీ

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 26**

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తపాలా శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో పంపిణీ చేసే చేయూత పింఛన్లను ముఖ గుర్తింపు ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య లతో కలిసి తపాలా శాఖ పోస్ట్ మాస్టర్ లకు నూతన మొబైల్స్, 143 మంత్ర ఎల్ 1 డివైస్ లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో తపాలా శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసే చేయూత పింఛన్లను ముఖ గుర్తింపు ద్వారా పంపిణీ



చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పింఛన్లు పంపిణీ చేయు తపాలా శాఖ పోస్ట్ మాస్టర్ లకు మొబైల్స్, అనుబంధ పరికరాలను అందించడం



జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య, డి.పి.ఎం. అన్నాజీ, ఎ.పి.ఎం. రాజ్ కుమార్, తెలంగాణ ఆన్ లైన్ జిల్లా సమన్వయకర్తలు మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం...

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 26**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో టి.ఎన్.జి.ఓ. హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నివారణ మండలి ప్రోత్సహించే పర్యావరణహితమైన బంకమట్టి వినాయకుడిని అందించి మట్టి వినాయకుని గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా





కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని, కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణం పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వివిధ రసాయనాలు, రంగులు ఉపయోగించి తయారు చేసే గణపతి విగ్రహాల కారణంగా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలి ప్రతినిధులు గడియారం శ్రీహరి, గుండేటి యోగేశ్వర్, భూముల రామ్మోహన్, సైండ్ల మొండయ్య, పొన్న మల్లయ్య, శ్రీపతి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతలను ఉచితంగా పంపిణీ

- ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 26**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి బెల్లంపల్లి పట్టణంలో మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి బెల్లంపల్లి పట్టణంలో గణేశ నవరాత్రి వేడుకల సందర్భంగా పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ప్రజల్లో పర్యావరణ అవగాహన పెంపొందించేందుకు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల బదులుగా మట్టి వినాయకులను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరు మట్టి గణపతులని పూజించండి.

- బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 26**

పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను కాకుండా, మట్టి గణపతులను పూజించాలని, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో, జనహిత సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రజలు అందరు మట్టి గణపతులను పూజించాలని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల మీరంతా కలిసిటమై జీవరాశులకు ప్రాణహానికి సంబంధించి అవకాశం ఉంటుందని పర్యావరణం సైతం దెబ్బతింటుందని అందుకే ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించాలని కోరారు. ప్రతి సంవత్సరం జనహిత సేవా సమితి వారు మట్టి గణపతులు పంపిణీ చేయడం అభినందనీయమని జనహిత సేవా సమితి సేవలని అభినందించారు. జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ, జనహిత సేవా సమితి ఆవిర్భవించిన తొమ్మిది సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కొరకు దాతల సహకారంతో మట్టి గణపతులు పంపిణీ చేస్తున్నామని, మంగళవారం 801 మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేశామని, పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రజలు రసాయనాలతో కూడిన పిఒపి విగ్రహాలు కాకుండా, మట్టి గణపతులు పూజించి పర్యావరణ పరిరక్షణ కొరకు సహకరించాలని కోరారు. మట్టి గణపతులు పంపిణీ కార్యక్రమం కొరకు సహకారం అందించిన దాతలకి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్హెచ్ఓ శ్రీనివాసరావు, ఫారెస్టు బీట్ ఆఫీసర్ శంకర్ రాథోడ్, మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు, జనహిత సేవా సమితి సభ్యులు, భక్తులు, పాల్గొన్నారు.

# గణేష్ ప్రతిష్టాప ఘనంగా నిర్వహించుకోవాలి.

- విశ్వహిందూ పరిషత్ నాయకుల విజ్ఞప్తి.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 26**

బెల్లంపల్లి పట్టణంలో బుధవారం నిర్వహించే గణేష్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని, అనంతరం నిమజ్జనం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని పట్టణ విశ్వహిందూ పరిషత్ సభ్యులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటుచేసి, మండపాల కమిటీ సభ్యులకు, ప్రజలకు పలు సూచనలు చేశారు. వినాయక మండపాల వద్ద ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయకూడదని, భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించాలని, గణేష్ మండపాల వద్ద ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే తమకు తెలియపరచాలని, పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ తొమ్మిది రోజులపాటు పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగేందుకు అందరూ సహకరించుకుంటూ ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ సమావేశంలో అనేక విషయాలు చర్చించిన అనంతరం బెల్లంపల్లి నగర గణేష్ ఉత్సవ సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మనోజ్ కుమార్ మారు, ఉపాధ్యక్షులుగా దాసరి అఖిల్ గౌడ్, బజరంగ్ కొలారియా, కట్ల అశోక్, మేకల పవన్ కళ్యాణ్, కార్యదర్శిగా మిట్ట శ్రీ రాజయ్య, సహ కార్యదర్శులుగా బంక రమేష్, దమ్మ సదానందం, పెట్టెం అశోక్, గుమ్ముల చందు ,కోశాధికారిగా కంచి వేణు, సహా కోశాధికారిగా అరికెల విలాస్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచేరియాల్ జిల్లా విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు రేవెల్లి రాజలింగు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి కే.కనకతార , జిల్లా కార్యదర్శి వేముల రమేష్ , ఐమడి మురళీ మనోహర్, ఆర్.ఎస్.ఎస్.శేషు, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించేలా చర్యలు

- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 26:**

గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ అన్ని శాఖల సమన్వయంతో ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనము సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ గణేష్ చతుర్థి ఉత్సవాల ఏర్పాట్ల పై, ఇందిరమ్మ ఇండ్ల పై, వనమహోత్సవం పై మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమై సెప్టెంబర్ 6న నిమజ్జనం చేయన్నునందున, వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు భక్తి శ్రద్దలతో సురక్షిత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వం



నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. జిల్లాలో మున్సిపాలిటీల పరిధిలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు గుర్తించిన చెరువుల వద్ద సానిటేషన్, భారీ కేడింగ్, లైటింగ్, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం నిర్వహించే ప్రదేశాల వద్ద క్రేన్లు, బారికేడింగ్, వేదిక ఏర్పాట్లు మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి శాఖ అధికారులు కలసి చేపట్టాలని, అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించుకొని సమన్వయముతో పని చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షిస్తూ జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్ల, మున్సిపాలిటీల పరిధిలో గ్రౌండింగ్ పూర్తి అయి బేస్మెంట్ స్థాయి వరకు వచ్చిన ఇండ్ల లబ్దిదారులకు పేమెంట్ చేయాలని సూచించారు. వనమహోత్సవం పై సమీక్షిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ల, మున్సిపాలిటీల పరిధిలో నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని, అవెన్యూ ప్లాంటేషన్ ను అధిక సంఖ్యలో చేపట్టాలని కమిషనర్లకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనరులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టిని దేవునిగా చేద్దాం, భక్తిని పూజగా అర్పిద్దాం

- **పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను వినియోగించాలి**
- **జిల్లా కలెక్టర్ శ్రీ. సి.నారాయణ రెడ్డి**



**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 26:**

మట్టిని దేవునిగా చేద్దాం, భక్తిని పూజగా అర్పిద్దామని, పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను



వినియోగించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ. సి.నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల భవనములోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణాన్ని పరిరక్షించడానికి మట్టి గణపతులనే పూజిద్దాం అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ని నిర్మూలించే దిశగా మట్టిచే చేయబడ్డ గణనాథులను ఏర్పాటు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ వినాయక చవితికి జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజకు వినియోగించుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలోని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయకులను వాడాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను సమన్వయంతో భక్తి శ్రద్దలతో నిర్వహించుకోవాలని అన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వలన పర్యావరణం కలుషితం అవుతున్నదని, కాలుష్య నివారణకు, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మట్టి వినాయకులను వినియోగించాలని అన్నారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ వెంకట నర్సయ్య, ఏ ఇ ఎస్. ఆర్. మహేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను పూజించి, పర్యావరణ పరిరక్షణకు తొడ్పాడు అందించాలి

**మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా .వెలుతురు ఆగష్టు 26:**

జిల్లా ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ మను చౌదరి ... విఘ్నాలు,





సమస్యలు తొలగించి సకల శ్రేయస్సులు చేకూర్చాలని కోరుతూ జిల్లా కలెక్టర్ యం. మనుచౌదరి జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాల వల్ల జల వనరులు కాలుష్యం అవుతాయని. కాబట్టి ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రజలకు కలెక్టర్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో మట్టి వినాయకుల విగ్రహాలను పంపిణీ చేశారు. అనంతరం మట్టి గణపతి విగ్రహాలను, అవగాహన గోడ పత్రికలను తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ప్రాంతీయ కార్యాలయం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగినది. మట్టి గణపతి ప్రతిమలను కలెక్టరేట్ సిబ్బందికి , ప్రజలకి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లి, బాలానగర్ జీడిమెట్ల ఏరియాలలో ప్రజలకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి జేఎల్బి హరిప్రియ, కలెక్టరేట్ పరిపాలన అధికారి (ఏవో) రామ్మోహన్ , సహాయక పర్యావరణ శాస్త్రవేత్త జి. లింగయ్య, .రాకేష్ ప్రాజెక్ట్ అనలిస్ట్ పాల్గొన్నారు.

## రెవెన్యూ రికార్డులను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ ...



**మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా .వెలుతురు ఆగష్టు 26:**

సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులన పెండింగ్ లేకుండా నిబందనల మేరకు జారీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తెలిపారు. వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబందనలకు అనుగుణంగా సత్వరమే జారీ చేయాలని ఆయన తెలిపారు. మంగళవారం బాచ్‌పల్లి మండలంలో పర్యటించిన అదనపు కలెక్టర్ తహశీల్లార్ కార్యాలయాన్ని ఆకస్మింకగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులను, పరిపాలన పరమైన రిజిష్టర్లను ఆయన పరిశీలించారు. ప్రజల అవసరాల దృష్టిలో పెట్టుకొని కులం, లోకల్ (స్థానికత) సర్టిఫికెట్లు, ఆదాయం, ఇతరాత్ర సర్టిఫికెట్ల జారీ నిమిత్తం చేసుకున్న దరఖాస్తును పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. నిర్దేశించిన సమయంలోపు సర్టిఫికెట్లను జారీ చేయాలని ఆదేశించారు. సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. పరిపాలన పరమైన ఫైళ్ళను పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే సిబ్బంది , శిక్షణ పొందిన సర్వేయర్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఆర్డి ఓ శ్యామ్‌ప్రసాద్, ఆర్ఐ లు రేణుక, భానుచందర్, సర్వేయర్ సంధు , రెవెన్యూ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.



## హిమాచల్‌లో మళ్లీ భారీ వర్షాలు

- **ప్రమాదస్థాయిలో బియాస్ నది ప్రవాహం**

**సిమ్లా,ఆగస్ట్26(ఆర్ఎన్ఎ):**

హిమాచల్ ప్రదేశ్ పై మళ్లీ ప్రకృతి తన ప్రకోపాన్ని చూపించింది. తీవ్ర స్థాయి వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ వరదల వల్ల కిరాట్పూర్-మనాలీ జాతీయ హైవేపై నష్టం జరిగింది. దీంతో మండీ, మనాలీ లో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల .. బియాస్ నది ఉప్పొంగుతున్నది. దాని ఉప నదులు కూడా ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో అత్యవసర సహాయక చర్యలు చేపడుతున్నారు. జాతీయ రహదారి పలు ప్రదేశాల్లో బ్లాక్ అయ్యింది. మనాలీ సమీపంలో ఉన్న బిందు ధంక్ వద్ద బియాస్ నది వరద నీటికి జాతీయ హైవే కొట్టుకుపోయింది. దీంతో మనాలి పర్యాటక కేంద్రానికి రాకపోకలు తెగిపోయాయి. మనాలీలో నది సమీపంలో ఉన్న ఓ హోటల్.. ఆ వరదలో కొట్టుకుపోయింది. మండి, కులు ప్రాంతాల్లో డేంజర్ మార్క్ దాటి నది ప్రవాహిస్తున్నది. లోతట్టు- ప్రాంతాల్లో జీవిస్తున్న వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది. బహంగ్, అలూ గ్రౌండ్ ప్రాంతాల నుంచి జనాలను తరలిస్తున్నారు. మరో 24 గంటల పాటు- నది సమీపానికి వెళ్లవద్దు అని పర్యాటకులకు అధికారులు హెచ్చరిక చేశారు.

# సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- **ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలి.**
- **జిల్లా కలెక్టర్ మను చౌదరి.......**

**మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా .వెలుతురు ఆగష్టు 26:**

సీజనల్ వ్యాధులను నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ యం. మన చౌదరి వైద్యాధికాలకు సూచించారు. మంగళవారం అల్వాల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి, ల్యాబరేటరీ, లేబర్ గదిని, మందుల నిల్వలను, ఆసుపత్రికి సంబంధించిన పలు రిజిష్టర్లను కలెక్టర్ పరిశీలించారు. అలాగే ఇమ్యూనిజేషన్ ప్రక్రియను వైద్యాదికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుంన్నందున ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాల అందించేందుకు ప్ర త్యేక శ్రద్ద పెట్టాలని సూచించారు. అలాగే రోగులు అందిస్తున్న మందులను వాడేవిదంగా ఆశా వర్కర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షింస్తూ, వాటిపై అవగహన కల్పించాలని తెలిపారు. ఫీవర్ సర్వే నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకుంటూ, ఫీవర్ సర్వేను వేగవంతంగా నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. ఆరోగ్య కేంద్రంలోని రోగులతో మాట్లాడుతూ రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సమయపాలన తప్పక



పాటించాలని, ఆసుపత్రి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వైద్యాధికారుల పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని కలెక్టర్ ఆదేశించారు. వివిధ విభాగాలకు చెందిని మందులను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకుంటూ కాలం చెల్లిన మందులను వినియోగించకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రులతోపాటు పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ఉమా గౌరి, డా. శైలజ, డిప్యూటి తహశీల్దార్ పృధ్వీ, ఇతర వైద్య అధికారులు, సిబ్బంది, తదితరలు పాల్గొన్నారు.




## జీ స్టూడియోకు చిరు చిత్రం డిజిటల్ రైట్స్




అనిల్ రావిపూడి చివరిగా చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏకంగా 300 కోట్లు- కలెక్ట్ చేసి, ఫ్యామిలీ సినిమా సత్తా ఏంటో చాటింది. నామ్ థియేటర్ హక్కులను జీ స్టూడియోస్ సంస్థ భారీగానే దక్కించుకొని, గట్టిగానే లాభపడింది. ఇక ఇప్పుడు చిరంజీవి-అనిల్ రావిపూడి సినిమా విషయంలో కూడా హక్కులు జీ స్టూడియోస్ దక్కించుకున్నట్టు- తెలుస్తోంది. ఈ సినిమాకు మన శంకర వరప్రసాద్ గారు పండగకి వస్తున్నారు అనే టైటిల్‌ను అనిల్ రావిపూడి ఫిక్స్ చేశాడు. జీ స్టూడియోస్ సంస్థ డిజిటల్ రైట్స్‌తో పాటు- శాటిలైట్ రైట్స్‌ను కూడా ఫ్యాన్సీ ప్రైస్‌కి దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు- సమాచారం. దాదాపుగా డీల్ క్లోజ్ అయినట్లేనని, చిరంజీవి-అనిల్ రావిపూడి కెరీర్‌లోనే అత్యధిక డబ్బులు రాబట్టిన ఓటీటీ- డీల్‌గా ఇది నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, జీ స్టూడియోస్ సంస్థ ఈ సినిమాకు సంబంధించిన హిందీ డిజిటల్ రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్‌కు అమ్మేసింది. అయితే, సౌత్ శాటిలైట్, డిజిటల్ రైట్స్‌ను మాత్రం తన దగ్గరే ఉంచుకుంది. నిజానికి, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సంస్థలు ఈ సినిమా రైట్స్ దక్కించుకునే ప్రయత్నం చేశాయి. అయితే, అనిల్ రావిపూడితో ప్రస్తుతం షోస్ కూడా చేస్తున్న జీ స్టూడియోస్ సంస్థ ఫైనల్‌గా డీల్ క్రాక్ చేసింది. ఇప్పటికే ఇండస్ట్రీ సమ్మె పూర్తికావడంతో, సెప్టెంబర్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను వచ్చే సంక్రాంతికి బరిలోకి దించబోతున్నారు. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు బీమ్స్ సంగీతం అందిస్తున్నాడు.




## చిత్రనిర్మణరంగంలోకి జయం రవి

### రవిమోహన్ స్టూడియోస్ నిర్మాణ సంస్థకు శ్రీకారం



ఒకవైపు మాజీ భార్య ఆర్తితో విడాకుల వివాదంతో వార్తల్లో నిలుస్తునే.. మరోవైపు తన కెరీర్‌లో కీలక ముందడుగు వేశాడు నటుడు జయం రవి (రవి మోహన్). తాజాగా ఈ నటుడు 'రవిమోహన్ స్టూడియోస్' పేరుతో సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించాడు. చెన్నైలో ఈ వేడుక ఘనంగా జరుగగా.. ఈ ఈవెంట్‌కి రవి తన ప్రేయాసి కెన్నిషాతో కలిసి వచ్చి ఘనంగా ప్రారంభించారు. ఇక ఈ వేడుకకు.. ముఖ్య అతిథులుగా కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, తమిళ హీరోలు కార్తీతో పాటు-, శివకార్తికేయన్ సూర్య, అథర్వ, జెనీలియా, రితేష్ దేశ్‌ముఖ్, దర్శకురాలు సుధా కొంగరతో పాటు- పలువురు స్టార్ సెలబ్రీటిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా రవి మోహన్ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మించబోయే తొలి రెండు సినిమాలను కూడా ప్రకటించారు. అందులో మొదటి సినిమాలో రవి మోహన్ హీరోగా కార్తీక్ యోగి దర్శకత్వంలో తెరకెక్కబోతుంది. సూర్య ఈ సినిమాలో కీలక పాత్ర పోషించనున్నాడు. ఇక రెండవ సినిమాలో హాస్య నటుడు యోగిబాబు లీడ్ లో రాబోతోంది. ఈ సినిమాను స్వయంగా రవి మోహన్ దర్శకత్వం వహించబోతున్నాడు.

## మిరాయ్ సినిమా మరో వారం వాయిదా

హనుమాన్ సినిమాతో ఫ్యాన్ ఇండియా క్రేజ్ సంపాదించుకున్న తేజా, ఇప్పుడు మిరాయ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. నిజానికి, ఈ సినిమా సెప్టెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది, కానీ ఈ సినిమా ఒక వారం వాయిదా పడే అవకాశం ఉందని అంటున్నారు. ఇంకా అధికారిక సమాచారం రాలేదు, కానీ సెప్టెంబర్ 12వ తేదీన సినిమా రిలీజ్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని 28వ తేదీన రిలీజ్ చేయబోతున్న ట్రైలర్‌తో పాటు- ప్రకటించనున్నారు. ఈ సినిమా పూర్తిగా కంప్యూటర్ గ్రాఫిక్స్ బేస్డ్ సినిమా. సినిమాలో సింహభాగం కంప్యూటర్ గ్రాఫిక్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఈ సినిమా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవుట్‌పుట్ సెప్టెంబర్ 1వ తేదీ నాటికి రెడీ అవుతుందని అంచనా వేసినప్పటికీ, ఒకవేళ వాటిలో ఏమైనా కరెక్షన్స్ చేయాల్సి వస్తే, అప్పటికప్పుడు చేసి 5వ తేదీ లోపు రిలీజ్ చేయడం కష్టం కాబట్టి, కాస్త సమయం తీసుకునేందుకు సెప్టెంబర్ 12వ తేదీన ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం.







## వెంకటేశ్‌తో మరో సినిమాకు వివి వినాయక్ యత్నం

టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేష్, తన తదుపరి సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో వచ్చిన విజయాన్ని కొనసాగించాలని భావిస్తున్న వెంకీ, ఎంతో ఆలోచించి తన తదుపరి ప్రాజెక్ట్‌ను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్నాడు. వెంకటేష్ - త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందబోతున్న ఈ సినిమా పూజా కార్యక్ర మాలతో ఇప్పటికే ప్రారం భమైంది. సెప్టెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ చేస్తున్న తొలి సినిమా ఇదే కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇకపోతే త్రివిక్రమ్ సినిమా మాత్రమే కాకుండా, వెంకటేష్ ప్రస్తుతం ఇతర దర్శకులతో కూడా చర్చలు జరుపు తున్నారు. కొత్త కథలు వింటూ, తదుపరి ప్రాజెక్టుల కోసం పునరాలోచన చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతోంది. గతంలో వెంకటేష్‌తో 'లక్ష్మి' అనే బ్లాక్‌బస్టర్ సినిమాను తెరకెక్కించిన వి.వి. వినాయక్, మళ్లీ వెంకీ కోసం ఓ మాస్ ఎంటర్‌టైనర్ స్క్రిప్ట్ రాయిస్తున్నట్లు- సమాచారం. త్వరలోనే ఆయన వెంకటేష్‌ను కలవాలని, కథ చెప్పాలని చూస్తున్నట్లు- ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. 2006లో వచ్చిన 'లక్ష్మి' చిత్రం వెంకటేష్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచింది. అప్పట్లో వీరిద్దరి కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందని వార్తలు వచ్చినా, ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది.

ఇప్పుడు 19 ఏళ్ల గ్యాప్ తర్వాత, మళ్లీ అదే కాంబినేషన్ తెరపైకి వస్తుందన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తిని కలిగిస్తున్నాయి. పైగా ఇది కూడా మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ జానర్‌లో ఉండనున్నట్టు- సమాచారం. 'ఇంటెలిజెంట్' వంటి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచిన తర్వాత వినాయక్ కొంతకాలం గ్యాప్ తీసుకున్నారు. హిందీలో 'ఛత్రపతి' రీమేక్ చేసినా, అది కూడా మిశ్రమ స్పందనే పొందింది. దాంతో కాస్త గ్యాప్ ఇచ్చాడు. ఇక ఇప్పుడు వెంకటేష్‌తో కాంబినేషన్ కుదిరితే, వినాయక్ తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## యధావిధిగా 5న విడుదలవుతున్న ఘాటి

క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క, విక్రమ్ ప్రభు కీలక పాత్రల్లో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ డ్రామా 'ఘాటీ-'. సెప్టెంబరు 5న ఈ మూవీ విడుదల కానుంది. ఇదే రోజున రావాల్సిన 'మిరాయ్' వాయిదా పడటం అనుష్క సినిమాకు కలిసొచ్చే అంశం. ఎక్కువ థియేటర్లు దొరికే అవకాశం ఉంది. అదే సమయంలో తమిళం నుంచి వస్తున్న శివకార్తికేయన్ 'మదరాశి' పైనా మంచి అంచనాలే ఉన్నాయి. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమాలకే కాదు, దసరా కానుకగా రాబోతున్న చిత్రాల పైనా సమ్మె ప్రభావం పడినట్లు- తెలుస్తోంది. పవన్‌కల్యాణ్ కథానాయకుడి సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీని సెప్టెంబరు 25న విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీ-వల ఈ సినిమా విడుదల తేదీ విషయంలో కాస్త గందరగోళం నెలకొంది. ఇంకో నాలుగైదు రోజుల షూటింగ్, అది కూడా ప్యాచ్ వర్క్ మిగిలిఉందని టాక్ వినిపించింది. ఈక్రమంలో సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందన్నారు. కానీ, 'సువ్వి.. సువ్వి' సాంగ్ ప్రకటిస్తూ విడుదల తేదీలో ఎలాంటి మార్పూ లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇంకా నెల రోజులే సమయం ఉండటంతో వీలైనంత త్వరగా ప్రమోషన్స్ మొదలు పెట్టాలని పవన్ అభిమానులు కోరుతున్నారు. బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న 'అఖండ2: తాండవం' కూడా సెప్టెంబరు 25నే విడుదల కావాల్సిఉంది. ఈ విషయాన్ని కూడా చిత్ర బృందం ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న పరిస్థితుల వల్ల విడుదల తేదీపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దసరా సీజన్ తప్పితే, 'అఖండ' వచ్చిన డిసెంబరులోనే 'అఖండ2' కూడా వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే బాలకృష్ణ డబ్బింగ్ కూడా పూర్తి చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉందని టాక్.




## మాన్‌సూన్ మూడ్ టైం.. కడయు లోహార్ కవ్వింపులు చూశారా..?

శ్రీవిష్ణు నటించిన అల్లూరి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది పూణే భామ కడయు లోహార్ . సినిమాలతోనే కాదు సోషల్ మీడియాతోనూ ఎప్పటికపుడు నెటిజన్లు, మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటుంది. ఈ ఏడాది ప్రదీప్ రంగనాథన్‌తో కలిసి డ్రాగన్‌లో మెరిసిన ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టింది. కాగా నెట్టింట చురుకుగా ఉండే ఈ భామ సరదాగా బిల్డింగ్ టెర్రస్‌పైకి వెళ్లింది. డెనిమ్ టీ షర్ట్‌లో ఎరుపు రంగు టోపీ పెట్టుకున్న కడయు లోహార్ మేకప్ లేకుండా న్యాచురల్ లుక్‌లో మెరిసిపోతూ మాన్‌సూన్ మూడ్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ముగ్ధమనోహరమైన హావభావాలతో అందరినీ కట్టిపడేస్తూ.. హొయలు పోతూ కవ్విస్తున్న ఫొటోలు ఇప్పుడు నెటిజన్లకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి.



# భారీ ఖైరతాబాద్ గణేశుడు

**- మట్టితో పాటు సంప్రదాయ రంగులు**

**- నేడు పూజలతో అంకురార్పణ**



**హైదరాబాద్,ఆగస్ట్26( వెలుతురు):** వినాయకచవితి అనగానే ఖైరతాబాద్ గణేషుడే గుర్తుకు వస్తాడు. ఈసారి కూడా ఖైరతాబాద్ వినాయకుడు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాడు. భారీ గణపతిని మట్టితో చేశారు. గణేష్ విగ్రహం తయారీ పూర్తి అయింది. ఏటా హైదరాబాద్‌లో ఎటు చూసినా వినాయకచవితి సందడే కనిపించేది. వినాయకచవితి అంటేనే బోలెడంత జోష్ ఉండేది. చిన్నా, పెద్దా అనే తేడా లేదు. గల్లీ గల్లీలోనూ ఎక్కడ చూసినా గణపయ్య పేరే వినిపించేది. హైదరాబాద్‌లో వినాయకచవితి పండగ ప్రత్యేకతే వేరు. విగ్రహం ప్రతిష్టాపన దగ్గర నుంచీ నిమజ్జనం వరకూ అంతా భక్తి భావంతో ఉప్పొంగిపోతారు. ఘనంగా జరుపుకునేందుకు ఆరాటపడతారు. తమకు తోచిన విధంగా విగ్రాహాలు ప్రతిష్టించేందుకు ఆసక్తి చూపిస్తారు. రెండు, మూడు వారాల క్రితం నుంచే వినాయకచవితి ఉత్సవాల కోసం ఏర్పాట్లు మొదల య్యాయి. ఈసారి కూడా గణేష్ పండుగ కోసం ఉత్సాహంగా ఏర్పాట్లు చేసుకున్నారు. ముఖ్యంగా ఖైరతాబాద్ గణేష్ ప్రత్యేకాకర్షణ. ప్రతి ఏడాది విశేష అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చే ఖైరతాబాద్ గణపతి ఈసారి మరింత శోభాయమానంగా తయారయ్యాడు. వినాయకుడిని పూజిస్తే లోకకల్యాణం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని నమ్మకం. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు, సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానాలు అందించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందచేశారు.

# యువతలో స్వాతంత్ర్య చైతన్యం

**- వినాయక ఉత్సవాలతో ఐక్యత**

**- ఫలించిన తిలక్ ప్రయత్నం**

**ముంబై,ఆగస్ట్26( వెలుతురు):** స్వాతంత్రోద్యమంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకుని వచ్చేందుకు వినాయక నవరాత్రలను బాలగంగాధర్ తిలక్ బాగా ఉపయోగించుకున్నారు. ప్రజలను భక్తిభావంతో ఏకం చేసి బ్రిటిషర్లకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపించారు. ఇందులో భాగంగా ఇంటికే పరిమితమైన గణపతి పూజను వీధివీధినా పూజలు అందుకునేలా చేశారు. ఇలా గణపతి నవరాత్రులుగా మలిచిన ఘనత లోకమాన్య బాలగంగాధర తిలక్‌కు దక్కింది. ఆనాడు ఉద్యమం కోసం ఉత్సవాల నిర్వహణ అవసర మయ్యింది. ఛత్రపతి శివాజీ పరిపాలనా సమయంలోనే మరాఠా రాజ్యంలో వినాయక ఉత్సవాలు ప్రారంభం అయ్యాయని కొందరు చరిత్రకారులు అంటారు. వినాయకుడిని పీష్వాలు తమ కులదేవుడిగా ఆరాధిస్తారు. కనుక 17వ శతాబ్దంలో శివాజీ చేతుల మీదుగా గణపతి నవరాత్రులు ప్రారంభమయ్యాయని కొందరి అభిప్రాయం. ఆయన స్ఫూర్తి కొనసాగింపుగా లోకమాన్య తిలక్ శివాజీ ఉత్సవాలు, గణేశ్ ఉత్సవాలను ప్రారంభించారని చారిత్రక అధ్యయనకారులు చెబుతారు. ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వ నిర్బంధాన్ని ధిక్కరిం చేందుకు, దైవభక్తికి,దేశభక్తిని జోడించిన అపురూప సందర్భం గణపతి నవరాత్రులు. వలస పాలనలో వివక్షకు గురవుతున్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పునరుద్ధరిం చేందుకు తొమ్మిది రోజుల వేడుక నిర్వహించాలన్న ఆలోచన చేయడం ఆనాడు అవసర మయ్యింది. జాతీయోద్య మంలో భాగంగా మహారాష్ట్ర పుణెలో 1893లో లోకమాన్య తిలక్ గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు పిలుపునిచ్చారు. ఆ స్ఫూర్తి భాగ్యనగరానికీ




వ్యాప్తి చెందింది. ఆనాటి నుంచి ఇప్పటి వరకు గణపతి ఉత్సవాలు ఘనంగా సాగుతూ వచ్చాయి. దేశభక్తి, స్వాతంత్ర్య కాంక్షను సామా న్యుల్లో రగిలించేందుకు, గమ్యం తెలియని బాటసారిలా అయోమయంలో ఉన్న యువతను ఒక సామాజిక లక్ష్యం దిశగా నడిపించేందుకు, 127 ఏళ్ల క్రితం మహారాష్ట్రలోని పుణె కేంద్రంగా సర్వ జనైక్య గణేశ్ ఉత్సవాలకు లోకమాన్య బాలగంగాధర తిలక్ పిలుపునిచ్చారు. గణపతి నవరాత్రులను సామాజిక వేదికలుగా మలిచారు. ఆ జాతియోద్యమ స్ఫూర్తి దేశవ్యాప్తంగా వ్యాపించింది. స్వరాజ్యం నా జన్మహక్కు అని నినదించిన తిలక్ పిలుపుతో కొందరు భాగ్యనగరవాసులు ముందుకొచ్చారు. నగరంలో స్థిరపడిన కొందరు మహారాష్ట్రీయులు సామూహిక వినాయక పూజకు నాంది పలికారు. అలా హైదరాబాద్‌లోని గణపతి ఉత్సవాల శోభ ప్రారంభమయ్యింది. అప్పట్లో చెరువుల్లోని నల్లమట్టినే వినాయక ప్రతిమల తయారీకి వాడేవారు. చవితినాడు మట్టిగణపయ్యను ప్రతిష్ఠించి, తొమ్మిది రోజుల పాటు తొలి, మలి సంధ్యా సమయాల్లో పూజ కార్యక్రమాలు నిర్వహించేవారు. సాయంత్రం వేళల్లో 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు జానపద నృత్యాలు, గీతాలాపన, భక్తి కీర్తనలు, భజన, పారాయణం, పద్య, ఇతిహాస నాటకాలు, సంగీత కచేరీ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చేవారు. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు, ధనిక, పేద తేడా లేకుండా అందరూ ఆ కార్యక్రమాలు చూసేందుకు పెద్ద ఎత్తున మండపాల వైపు తరలి వచ్చేవారు. ఆ పూజా కార్యక్రమాలు, కళా ప్రదర్శనలే దేశ సమైక్యతకు స్ఫూర్తిగా నిలిచేది. అలాంటి పరిస్థితులలోనూ నిజాం ప్రభుత్వం సమ్మతిం చేలా గణపతి నవరాత్రులు నగరంలో జరగడం విశేషం. భారత గుణవర్థిని సంస్థ ఆధ్వర్యంలో ఏటా వినాయక నవరాత్రుల సందర్భంగా పదిరోజులపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహిస్తున్నారు. ఇరవై శతాబ్దం ప్రారంభంలో శాలిబండ నుంచి నగరంలో మరికొన్ని ప్రాంతాలకు గణేశ్ ఉత్సవాలు విస్తృతమయ్యాయి. చార్మినార్ పరిసరాల్లోని దివాన్ దేవిడి ప్రాంతంలోని దీక్షిత్ వాడ, కోఠిలోని మహారాష్ట్ర గ్రంథ సంగ్రహా లయ్, సుల్తాన్ బజార్ మహారాష్ట్ర మండల్, కాచిగూడ, హరిబౌలి, నాంపల్లి తదితర ప్రాంతాల్లో గణపతి నవరాత్రి సామూహిక ఉత్సవాలు మొదలయ్యాయి. పండుగ పది రోజులూ ఆ ప్రాంత వీధులన్నీ కోలా హలంగా ఉండేవి. ఆ ప్రాంతాలలో మహారాష్ట్రీయులు ఎక్కువ మంది ఉండేవారు. తొమ్మిది రోజుల పాటూ రోజూ సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు చూసేందుకు కుటుంబంతో సహా వెళ్లేవాళ్ళు. రెండు కళ్లు చాలవు అన్నంతగా సంబరాలు జరిగేవి. పదో రోజు తెల్లవారుజామున పిల్లలు, పెద్దలు అంతా కలిసి మట్టి గణపతిని ఊరేగింపుగా తీసుకెళ్లి మూసీలో నిమజ్జనం చేసేవాళ్లు.





# భాగ్యనగరంలో ఉత్సవాలకు ప్రత్యేకత

**- ఖైరతాబాద్ గణపతికి పెరుగుతున్న ఆదరణ**

**- వేలంలో బాలాపూర్ లడ్డూ ప్రత్యేకం**

**హైదరాబాద్,ఆగస్ట్26( వెలుతురు):** గణేశ్ ఉత్సవాల పేరెత్తగానే మహారాష్ట్ర తరవాత హైదరాబాదే గుర్తుకు వస్తుంది. హైదరాబాద్‌లో ఈ ఉత్సవాలకు అంతటి ఘనత ఉంది. భాగ్యనగర గణపతి నవరాత్రి ఉత్సవాలు నగర ప్రజల సామరస్య జీవనానికి, ఐకమత్యకు అద్దం పడతాయి. భాగ్యనగర గణపతి నవరాత్రి ఉత్సవాలు నగర ప్రజల సామరస్య జీవనానికి, ఐకమత్యకు అద్దం పడతాయి. ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించు కునేందుకు ఏటా లక్షల్లో జనం తరలి వస్తారు. ఇక్కడ ఏటా ఓ రకమైన వినాయకుడి ప్రతిమను తయారు చేస్తున్నారు. మట్టి గణపతికి ప్రాధాన్యం పెరిగింది. బాలాపూర్ లడ్డూ వేలానికి ప్రతీక.ఇలా అనేక ప్రత్యేకతలు వినాయక ఉత్సవాల్లో ఉన్నాయి. నిమజ్జనం కూడా జంటనగరాల్లో బహుళ ప్రాచుర్యం పొందింది. హైదరాబాద్‌లోని కొన్ని వినాయక మండపాలలో లంబోదరుడి లడ్డూ ప్రసాదాన్ని కొందరు ముస్లిం, క్రిష్టియన్లూ వేలంపాట ద్వారా దక్కించుకోవడం అందుకు తార్కాణం. అంతేకాదు, చార్మినార్ తదితర ప్రాంతాలలో గణపతి శోభాయాత్ర సమయంలో కొందరు ముస్లింలు ఎదురెళ్లి భక్తులకు మంచినీరు అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన సందర్భాలెన్నో. రాజా బహద్దుర్ వేంకటరామారెడ్డి హైదరాబాద్ కొత్వాల్‌గా బాధ్యతలు నిర్వర్తి స్తున్న సమయంలో గణపతి శోభాయాత్రలో చిన్నపాటి సమస్య తలెత్తింది. ఆ సమయంలో ఒక ఉన్నత పోలీసు అధికారిగా ఆయన అనుసరించిన వ్యూహం నేటి పోలీసులకూ ఆదర్శనీయం. గణపతి నిమజ్జనం సమయంలో కొందరు పోలీసులే భక్తులతో గొడవపెట్టు కున్నారు. దాంతో, ఊరేగింపు నడిరోడ్డుపై నిలిచింది. భక్తులు వినాయకుడి శోభాయాత్ర పల్లకిని నడిరోడ్డుపై దింపేశారు. ఆ సంగతి తెలిసి హుటాహుటిన సంఘట నా స్థలానికి చేరుకున్న కొత్వాల్, సమస్యకు కారణమైన పోలీసు జవానులను మందలించారు. అయినా భక్తులు వాదులాట ఆపలేదు. దాంతో వేంకటరామారెడ్డి స్వయంగా వినాయకుని ఊరేగింపు పల్లకిని భుజానికెత్తుకోబోయారు. అప్పుడుగానీ పరిస్థితి సద్దుమణగలేదు. నిమజ్జనం ప్రశాంతంగా సాగింది. ఆ సంఘటన తాలూకూ విషయాలు కొత్వాల్ వేంకటరామారెడ్డి జీవిత చరిత్ర ద్వారా తెలుస్తాయి. నగరంలో వినాయకచవితి జోష్ నెలకొంది. రోడ్ల నిండుగా విగ్రహాలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహం వద్ద ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. భాగ్యనగరంలో గణేశ్ ఉత్సవాలు తొలిసారిగా పాతబస్తీలోని శాలిబండ ప్రాంతంలో ప్రారంభ మయ్యాయి. కులమతాలకతీతంగా అందరూ కలిసి గణపతి మండపాలను నెలకొల్పడం, తద్వారా రాజకీయ చర్చలు, స్వాతంత్య స్ఫూర్తిని యువతలో ప్రేరేపించే సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే క్రతువుకు శ్రీకారం జరిగింది. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు, ధనిక, పేద తేడా లేకుండా అందరూ ఆ కార్యక్రమాలు చూసేందుకు పెద్ద ఎత్తున మండపాల వైపు తరలి వస్తారు. ప్రారంభంలో శాలిబండ నుంచి నగరంలో మరికొన్ని ప్రాంతాలకు గణేశ్ ఉత్సవాలు విస్తృతమయ్యాయి. తొమ్మిది రోజుల పాటూ రోజూ సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు జరిపంచేవారు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com